ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 05, మార్చి 2024 16 పేజీలు





2వ పేజీలో...

## బిఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

### ప్రకటించిన అధినేత కెసిఆర్

### పార్టీ శ్రేణుల హర్షం

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:- అంతా ఊహించినట్లే బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసిఆర్ ఖరారు చేశారు. హైద్రాబాద్‌లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో

# పునాదుల వద్దే.. పురిటినొప్పులు



## సీతమ్మసాగర్‌కి హైకోర్టులో ఎదురుదెబ్బ

ప్రభాతవార్త ప్రతినిధి-ఖమ్మం/అశ్వాపురం

"సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్-సీతమ్మసాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్ట్" ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గడచిన ఏడెనిమిదేళ్ళుగా మార్మోగుతున్న ప్రతిష్టాత్మక సాగు నీటి ప్రాజెక్టులు. గత ప్రభుత్వం వీటికోసం చేసిన ప్రచారం అంతా ఇంతా కాదు. భూమ్యాకాశాలను ఏకం చేసి మరీ., ఇది కల్వకుంట్ల వారి కలల సౌధమని ఊరూవాడా ప్రచారం చేశారు. కదిలినా మెదిలినా సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్ హెలికాప్టర్‌కి రెక్కలు తగిలించుకుని సైట్‌లో వాలిపోయేవారు. అధికారుల హడావిడి., సమీక్షలు., ఇదంతా చూస్తే., నిజంగా ఈ ప్రాజెక్ట్‌లు కూడు పెట్టడం ఖాయమేనేమో అనే అనుమానం కూడా ఒక్కోసారి కలిగేది. కానీ కాలం కరిగి ఆ హంగులన్నీ గాల్లో కలిసినట్లే., వీటిమీద సగటు పౌరుడు పెట్టుకున్న ఆశలూ ఆవిరైపోతున్నాయి. ఈ నిర్మాణాల విషయంలో ఇరిగేషన్ అనుసరించిన క్షమించరాని నిర్లక్ష్యాన్ని చూస్తున్నప్పుడు వీటి భవిష్యత్తు మీద భయం పట్టుకుంటున్నది. ఏంటీ., ఈరెంటికీ కలిపి

- స్టార్టింగ్ పాయింట్ భూసేకరణే చెల్లదన్న న్యాయస్థానం
- "పెసా" నిబంధనలు గాలికొదిలారని వ్యాఖ్య
- ప్రభుత్వం జారీచేసిన ప్రొసీడింగ్ కొట్టివేత
- సీతారామాలిఫ్ట్ మీదా ఈ ప్రభావం
- ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యమా
- నాటి కెసిఆర్ సర్కార్‌కి ఇరిగేషన్ వెన్నుపోటు

2వ పేజీలో...

## సీఎం హోదాలో తొలిసారి

# భద్రాద్రికి రేవంత్



- 11న భద్రాద్రి రాముని దర్శనం
-గృహ లక్ష్మీ పథకం ప్రారంభం
-అధికారులతో రివ్యూ మీటింగ్
-లక్ష్మీపురంలో పబ్లిక్ మీటింగ్
-సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరికలు...?
-కేసీఆర్ మీటింగ్‌కు ఎమ్మెల్యే తెల్లం దుమ్మా
-కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం

ప్రభాతవార్త-భద్రాచలం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 11న భద్రాచలం రానున్నారు. ఈ మేరకు అధికారికంగా సీఎం పర్యటన ఖరారైంది. సీఎం భద్రాచలం రాక సందర్భంగా తొలుత భద్రాద్రి రాముని దర్శించుకుంటారు. అనంతరం భద్రాచలంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం అవుతారు. భద్రాచలంకు కూతవేటు దూరంలో ఉన్న లక్ష్మీపురంలో జరిగే పబ్లిక్ మీటింగ్‌లో సీఎం పాల్గొంటారు. ఈ సమావేశంలోనే గృహ లక్ష్మీ గ్యారంటీ హామీ ఇందిరమ్మ గృహాల పథకాన్ని సీఎం ప్రారంభిస్తారని తెలిసింది.

2వ పేజీలో...

## సీతారామ ప్రాజెక్టుపై.. పొంగులేటి రివ్యూ



5 లో..

- 11న భద్రాచలంకు సిఎం రాక
- సిఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం
- సీతారామ భూనిర్వాసితులకు రూ12.50కోట్లు విడుదల చేస్తాం
- బాంబు బ్లాస్టింగ్‌లను సింగరేణి ఆదుకోవాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి
- మైనింగ్ శాఖ అధికారులపై పొంగులేటి ఆగ్రహం

సత్తుపల్లి, మార్చి 4, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి గోదావరి జలాల ద్వారా రైతులకు సాగు నీరు అందించాలని నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టినటు వంటి సీతారామ ప్రాజెక్టు పనుల తీరుపై ఈనెల 11తేదిన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించ తలపెట్టినట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి పొంగులేటి ఎంఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు.

2వ పేజీలో...

# పునాదుల వద్దే పురిటినొప్పులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎకరాకు రూ.16వేల510 కోట్ల గ్రాంటు. చాలా భాగం పేమెంట్లు కూడా చెల్లించేశారు. ఇది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమే. పనులు ఆలస్యమయ్యేకొద్దీ ఇంకెన్ని కోట్లు హారతి ఇవ్వాలో దానికో లెక్కాపత్రం లేదనేది ఒక అంశం కాగా..,ఖర్చు చూపిన దాంట్లో కూడా భారీ అవినీతి జరిగిందని రాష్ట్ర నీటిపారుదల మంత్రే ఆరోపించడం చూస్తుంటే ఈ పనులు ముందుకెళతాయా అనిపిస్తుంది. అవినీతి భాగోతాల సంగతిని కాస్త పక్కన పెడదాం. ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లకు సంబంధించిన "భూసేకరణ" విషయంలో ప్రాథమిక దశలోనే అధికారులది ఎంతటి నిర్లక్ష్యమో ఒక్కసారి ప్రజలంతా గమనించాలి.సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణానికోసం అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లె-అశ్వాపురం-కొమ్ముగూడెం-తదితర గ్రామాల పరిధిలో 2021 సంవత్సరంలో భూసేకరణ మొదలెట్టింది. 21 మంది రైతులనుంచి 60 ఎకరాలకు పైగా ల్యాండ్ ఎక్వయిర్ చేసేందుకుగాను "ఆర్‌సినెంబర్: సి/985/2020-2021 తేది: 20.04.2021 ద్వారా" అవార్డ్ నిమిత్తం ప్రొసీడింగ్ ఇచ్చారు. కాగా "పెసాచట్టం-1996" నిబంధనలకు విరుద్ధంగా ఈ భూసేకరణ ప్రక్రియ ఉన్నదని, రిట్ పిటిషన్ నెంబర్లు: 14653-14664/2021 ల ద్వారా తెలంగాణా హైకోర్టుని ఆశ్రయించారు. నిజానికి 2013 జాతీయ భూసేకరణ చట్టంలోని అండర్ సబ్‌సెక్షన్ (3) సెక్షన్ 41ఆఫ్ ది ల్యాండ్ ఎక్విజేషన్ ఏక్ట్-2013 ప్రకారం., అండర్‌సెక్షన్ 11(1) లో గిరిజన ప్రాంతాల్లో ఏదేని భూసేకరణ కోసం ప్రిలిమినరీ నోటీస్ ఇచ్చేముందర "పెసాచట్టం-1996" నిబంధనలు పాటించాలని ఆ రిట్‌లో పిటిషనర్లు పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా పెసా గ్రామసభలేవీ నిర్వహించకుండానే.,ఆయా గ్రామ సభల తీర్మానాల తంతుని గాలికొదిలి భూసేకరణ ప్రక్రియకి పూనుకున్నారని బాధితులు న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. ఆర్అండ్ఆర్ ప్రస్తావనే ఎక్కడా లేకుండా మొదలెట్టిన ఈ కార్యక్రమం చట్టరీత్యా చెల్లదని వాదించారు. దీనిపై ప్రతివాదులైన ప్రభుత్వ యంత్రాంగం తగిన ఆధారాలు చూపించలేకపోవడంతో.,హైకోర్టు బాధితులకు అనుకూలంగా తీర్పుచెప్పింది. నిబంధనలను పాటించనందున ప్రభుత్వం జారీచేసిన "ఆర్‌సి నెంబర్: సి/985/2020-2021 తేది: 20.04.2021" ప్రొసీడింగ్‌ని న్యాయస్థానం పక్కన పెట్టేసింది (సెటసైడ్). ఇప్పుడు చెప్పండి..ఇంత గొప్పలు చెప్పుకు తిరిగిన నీటిపారుదల విభాగం ఈ చిన్న విషయంలోనే ఎంత తప్పుటడుగు వేసిందో. ఇది నాటి గవర్నమెంట్ ఆశయానికి వెన్నుపోటు పొడవడమా కాదా..,తీర్పు ప్రజలకే వదిలేద్దాం.

**అడుగడుగునా తడబాట్లే :**

ఇవి బ్రహ్మాండం బద్దలయ్యే సాగునీటి ప్రాజెక్ట్‌లని సర్కార్ చెప్పుకోవడం ఏమాత్రం తప్పుకాదు. మరి తదనుగుణమైన సంకల్ప సిద్ధికూడా కావాలి కదా. కానీ చిత్తశుద్ధి ఎక్కడా మనకు కనిపించదు. ప్రధానమైన భూసేకరణ విషయంలోనే ఇంకాస్త ముందుకెళ్ళి చూస్తే యంత్రాంగపు పోకడలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. మచ్చుకి కొన్ని సంఘటనలను గమనిద్దాం. 17.07.2020 తేదీన నాటి ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్.,ఇరిగేషన్ ముఖ్యకార్యదర్శి రజిత్‌కుమార్‌లు అశ్వాపురం వచ్చి ఉన్నతస్థాయి సమీక్ష ఏర్పాటు చేశారు. కలెక్టర్లు-సంయుక్త కలెక్టర్లు- ఆర్‌డిఓలు-తహశీల్దార్లు-అబ్బో ఉరుకులు పరుగులు పెట్టారు. హడావిడికి కొదవలేదు. ఈ మీటింగ్‌లో తేల్చింది ఏమంటే.,"పక్షంరోజుల్లో" అంటే పదిహేనురోజుల్లో" భూసేకరణ సర్వే పూర్తయిపోవాలని హుకుం జారీ చేశారు. ఆ గడువు ముగిసిపోయి తదుపరి 21.05.2021 తేదీన అంటే 10 నెల్ల తర్వాత నాటి జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి 3500 ఎకరాల భూసేకరణ కోసం రెండవ రివ్యూ నిర్వహించారు. అశ్వాపురం మండలంలో 339 ఎకరాలు, మణుగూరులో 610, దుమ్ముగూడెంలో 726, చర్లలో 1446 ఎకరాల భూమిని సేకరించేందుకు ఆయన పలు సూచనలు చేశారు. ఆ తర్వాత మళ్ళీ 12.01.2022 తేదీన అంటే రెండో సమీక్ష తరువాత 8నెల్లకి అప్పటి కలెక్టర్ అనుదీప్ దీనిపై సమావేశమై అటవీ భూముల రీఎంబర్స్‌మెంట్ స్పీడప్ చేయాలని ఆదేశించారు. ఇలాంటి ఉన్నతస్థాయి మీటింగులెన్ని పెట్టినా.,చివరికి ఎక్కడైతే గోదావరి నదివద్ద హెడ్‌వర్క్సులకోసం ఉద్దేశింపబడిన ప్రాంతమున్నదో.,ఆ భూమిని సేకరించే ప్రక్రియలోనే అధికార యంత్రాంగం తప్పులో కాలేయడంతో.,ఇంతటి ఉన్నతస్థాయి సమీక్షలు సయితం ఈ చిన్న పనులను కూడా చేసుకోలేక చతికిల పడినట్లయింది. ప్రిలిమినరీ నోటిఫికేషన్‌కి ముందు 1996 పెసా చట్ట నిబంధనలు పాటించాలనే కనీస నిబంధన కూడా ఈ ఐఎఎస్‌లకు, ఇంజనీర్లకూ తెలియదా. ఎంత అప్రదిష్ఠ. పైగా సెప్టెంబర్-2022 కల్లా ఈ బహుళార్థ సాధక ప్రాజెక్ట్‌ని పూర్తిచేయాలని లక్ష్యంగా కూడా పెట్టుకున్నారు. మరి ఆమేరకు యంత్రాంగం ఎంత చిత్తశుద్ధితో పనిచేసిందో సమీక్షించుకోవాలి. చివరిగా ఒక కొసమెరుపు ఏమంటే..పైన చెప్పిన హైకోర్టు తీర్పులో చివరి 7వ పేరాలో న్యాయమూర్తి ఒక ఆసక్తికర సూచన చేశారు.

పెసా చట్ట నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్ ని పక్కన పెడుతూనే చట్టపరిధిలో తదుపరి భూసేకరణ ప్రక్రియను కొనసాగించేందుకు ప్రభుత్వానికి స్వేచ్ఛ ఉందంటూ..,రైనిషియేట్ అనే పదాన్ని వాడారు. అంటే తర్వాతి ప్రక్రియని ప్రారంభించమని దాని అర్థం. ఈ ఆర్డర్ వచ్చి ఐదుమాసాలు దాటుతున్నది. మరి సర్కార్ ఆమేరకు ప్రయత్నాలు మొదలెట్టిందో లేదో తెలియడంలేదు.

# నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# అట్టహాసంగా కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్‌స్టోర్ ప్రారంభం

**కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:**

ఖమ్మంలోని బైపాస్‌రోడ్‌లో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ 59వ స్టోర్‌ను ప్రారంభించింది.కస్బాబజార్‌లో ఉన్న కళామందిర్ స్టోర్‌ను కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్లోకి మార్చింది. ఈ స్టోర్‌ను శ్రీత్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి ప్రారంభించారు. తెలంగాణలో సంస్థకు ఇది 26వ స్టోర్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ అల్ట్రా ప్రీమియం, ప్రీమియం చీరలు,లెహంగాలతో పాటు పురుషులు, పిల్లల సాంప్రదాయ వస్త్ర శ్రేణి సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది.సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి




మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రిటైల్ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ఇప్పటికే తెలంగాణలో మమ్మల్ని సాదరంగా స్వాగతించారు. ఈ కారణం చేతనే ఇక్కడ మాకు అత్యధిక సంఖ్యలో స్టోర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్, మల్లునందిని, పలువురు నగర ప్రముఖులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామ

**(మొదటి పేజీ తరువాయి..)**

జరిగిన సమావేశంలో కేసిఆర్ ఈ మేరకు నిర్ణయించి ప్రకటించారు.ఉమ్మడి జిల్లా నుంచి ఎంపీగా రెండుసార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. నామ నాగేశ్వరరావు 2009,2019లోక్‌సభ ఎన్నికల్లో,భారీ మెజార్టీతో గెలుపొందారు.2019 ఎన్నికల్లో కాంగ్రెస్ 1లక్షా 68వేల 62 ఓట్ల భారీ మెజార్టీతో ఖమ్మ ంఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు. ఆ తర్వాత నుంచి పార్టీ లోక్‌సభ పక్ష నేతగా లోక్‌సభలో ఉమ్మడి ఖమ్మంజిల్లా తెలంగాణ వాణిని బలంగా వినిపించారు.2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బిఆర్ఎస్‌లో 2019మార్చిలో జాయిన్ అయిన పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి,ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు.పూర్వ వరంగల్ జిల్లా దోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్‌సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్,కేటిఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసిఆర్ అయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇపుడు ఖరారు చేశారు. నామ అయితేనే అందర్ని కలుపుకుపోయి విజయం సాధిస్తారని కేసిఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.

**నామ పేరు ప్రకటన పట్ల హర్షం**

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా హర్షద్యానాలు వ్యక్తమవుతున్నాయి.అన్ని ప్రాంతాల్లో బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నామను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

# సీఎం హోదాలో తొలిసారిగా భద్రాద్రికి రేవంత్ రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి..)**

**-సీఎం హోదాలో తొలిసారిగా భద్రాద్రికి...**

తెలంగాణ రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తొలిసారిగా భద్రాచలం వస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్ రెడ్డి భద్రాచలం వచ్చి భద్రాద్రి రాముని దర్శించుకున్నారు. కాగా ముఖ్యమంత్రిగా నియమితులైన రేవంత్ రెడ్డి సెంటిమెంట్‌కు ప్రాధాన్యమిస్తూ భద్రాద్రి పర్యటన చేస్తున్నారు. ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమికి సీఎం హాజరు కావాల్సి ఉంది. అయితే అప్పుడు ఎంపీ ఎన్నికలు కోడ్ వచ్చే అవకాశం ఉండటంతో ముందుగానే భద్రాచలానికి సీఎం వస్తున్నారని ప్రచారంలో ఉంది. తెలంగాణ సీఎంగా కేసీఆర్ 2015లో భద్రాచలంలో జరిగిన శ్రీరామనవమికి హాజరయ్యారు. ఆ తర్వాత తొమ్మిదేళ్లపాటు కేసీఆర్ భద్రాచలం ముఖం చూడలేదు. దానికి రకరకాల కారణాలు ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మాత్రం భద్రాచలం వస్తున్న నేపథ్యంలో స్థానికులలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**-లక్ష్మీపురంలో పబ్లిక్ మీటింగ్**

భద్రాచలం పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న లక్ష్మీపురంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాద్రి రాముని దర్శనం అనంతరం సీఎం లక్ష్మీపురం బహిరంగ సభలో పాల్గొంటారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని తెలిసింది. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం లక్ష్మీపురంలో సీఎం బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించారు. హెలీప్యాడ్ స్థలాన్ని కూడా చూశారు. అయితే ఈ బహిరంగ సభలో సీఎం సమక్షంలో పలువురు ఇతర పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సభలోనే కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం కూడా జరుగుతోంది. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కేసీఆర్ మీటింగ్‌కు తెల్లం దుమ్మా కొట్టడం.. ఇక దాదాపు కాంగ్రెస్‌లో తెల్లం చేరటం ఖాయమైందన్న ప్రచారం ఊపందుకుంది.

# హత్యకేసులో ఇద్దరికి జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, మార్చి 4 - ప్రభాతవార్త:*

హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాచలంకు చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కల్లూరు వెంకటేశ్వరరావు 2017 నంబర్ 19వ తేదీన భద్రాచలం పోలీసులకు ఇచ్చిన తన ఫిర్యాదులో... భద్రాచలం టౌన్ శ్రీకృష్ణ దేవాలయంకు చెందిన సత్రం లీజుకు నడుపుతున్న స్వరాబు రామకృష్ణ తన సత్రంలో హత్య జరిగిందని తెలుపగా ఆ సత్రంనకు వెళ్లి తెలుసుకోగా... 2017 నవంబర్ 18వ తేదీన భార్యాభర్తలమని చెప్పి బి.నగేషన, బి.అనీత, తమది ఖమ్మం అని తెలిపి 102 రూమ్ ఇచ్చామని, తర్వాత ముగ్గురు వచ్చి ఆ పేరు గలవారు తమవాళ్లేనని తెలుపగా వారికి 104 రూమ్ అలాట్ చేశామని అన్నారు. తెల్లవారు వారి వెళ్లిపోయారని, రూమ్ ఊడ్చేందుకు పనిమనిషి వచ్చి చూడగా రక్తపు మరకలు ఉన్నాయని రూమ్‌లోని బాత్‌రూమ్‌లో మహిళ శవం ఉందని చూపించగా భద్రాచలం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఏఎస్పై హరిసింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కామేపల్లి మండలం పొన్నేకల్లుకు చెందిన వెల్దాసు సత్తయ్య కుమార్తె అనీతను గోపికి ఇచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు అయిన తర్వాత కారేపల్లి మండలం లింగ్యాతండాకు చెందిన బోడా నాగేశ్వరరావు అలియాస్ నగేష్‌తో అక్రమ సంబంధం పెట్టుకుందని చాలాసార్లు పంచాయతీలు జరిగి పంచాయతీలో తీర్మానం చేసినప్పటికీ ఎవరికీ వారే ఉండాలని తీర్పు ఇచ్చారు. అనిత భర్త గోపితో విడాకులు తీసుకుంది. తర్వాత అనీత తన పిల్లలు పెద్దవాళ్లవుతున్నారని నాగేశ్వరరావును రావొద్దని చెప్పినప్పటికీ వస్తుండేవాడని మళ్లీ అనీత మరొకరితో ఉంటున్న దనే అనుమానంతో నాగేశ్వరరావు పంచాయతీ పెట్టగా నాగేశ్వరరావుకు రూ.10 వేలు జరిమానా వేశారు. ఆ వెంటనే అనీత నాగేశ్వరరావును చెప్పుతో కొట్టగా అనీతకు రూ.10 వేలు జరిమానా విధించారు. ఆ అవమానం మనసులో పెట్టుకున్న నాగేశ్వరరావు కారేపల్లి మండలం దుబ్బతండాకు చెందిన బానోత్ నరేష్, వాంకుడోత్ సంకి, చీమలపాడుకు చెందిన పేరం లక్ష్మయ్యలతో రూ.50 వేలకు సుపారి మాట్లాడుకొని రూ.10 వేలు అడ్వాన్సు ఇచ్చి ప్లాన్ ప్రకారం అనీతను భద్రాచలం తీసుకొని వచ్చి తర్వాత మిగతా వారు వచిన ఆ రాత్రి మదనయం తాగి, అనీతకు మద్యం తాగించి ఆమె నిద్రలో ఉండగా నాగేశ్వరరావు అనీత ఛాతిపై కూర్చోగా వాంకుడోత్ సంకి, పేరం లక్ష్మయ్య ఆమె కాళ్లు , చేతులు గట్టిగా పట్టుకోగా బానోత్ నరేష్ కత్తితో పొడిచాడు. అనీత నాగేశ్వరరావు వేలును కొరుకగా ఇంకా బ్రతికే ఉందని తాను కూడా కత్తితో పొడిచి టవల్‌తో ఊపిరి ఆడకుండా చేసి చంపి శవాన్ని బాత్‌రూమ్‌లో పడేసి శవంకు ఉన్న ఆభరణాలు దొంగలించి వెళ్లిపోయారని అప్పటి ఏఎస్పీ సునీల్‌దత్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు దర్యాప్తులో తేలగా నాగేశ్వరరావు తల్లి బోడా ద్వాలి, నాగేఉశ్వరరావు భార్య బోడా లక్ష్మీతో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసుకొని చార్జిషీట్ అప్పటి సీఐ సత్యనారాయణరెడ్డి దాఖలు చేశారు. కోర్టులో 16 మంది సాక్షులను విచారించారు. బోడా నాగేశ్వరరావు అలియాస్ నగేష్, బానోత్ నరేష్‌లపై నేరం రుజువు కాగా వారిద్దరికి జీవితఖైదు, చెరో రూ.3 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. మిగతా వారిపై కేసును కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు.

# వ్యసనాలతో భవిష్యత్తును కోల్పోతున్న యువత

*పెనుబల్లి, మార్చి 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని యువత పలు చెడు వ్యసనాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు. పెరుగుతున్న టెక్నాలజీకు అనుగుణంగా యువత చేతిలో స్మార్ట్ ఫోన్‌లు ఉండటం వలన ఆధునిక పద్ధతుల్లో అనేక వ్యసనాలకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును పై చదువులకు వెళ్ళకుండానే ఉన్నత పాఠశాల విద్యతోనే వారి విద్యాభ్యాసాలను ముగించేస్తున్నారు. ఉన్నత పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలల ఉత్తీర్ణత కోసం ఏదో విధంగా తిప్పలు పడి, వారిని ఉత్తీర్ణులుగా చేయగలుగుతున్నారు తప్ప విద్యా ప్రమాణాలు మాత్రం నానాటికి దిగజారిపోతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేకపోతున్నారు. దానికి కారణం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ చూపకపోవడమే. ఉపాధ్యాయులు సూచించిన విధంగా పాఠశాలలకు పంపించడంలోనూ తల్లిదండ్రులు అశ్రద్ధ వహించడం వలన ఉన్నత పాఠశాల విద్య దశలోనే యువత చెడు మార్గం వైపు పయనిస్తున్నారు. ఇటీవల ఫ్రీ ఫైర్, అదే విధంగా అనేక ఆన్‌లైన్ గేమ్‌లు పిల్లల భవిష్యత్తును చిదిమేస్తున్నాయి. ఒకప్పుడు టైంపాస్‌గా ఆడుకునే తంబోలా గేమ్ ఇప్పుడు అదొక వ్యసనంగా మారి వారికి నిత్యకృత్యంగా మారింది. అదే విధంగా ఆంధ్రా సరిహద్దుకు దగ్గరగా ఉండటంతో ఆంధ్రా సంస్కృతీ అయిన కోడిపందాలు, పేకాట కూడా వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. తల్లిదండ్రులు నడిచే మార్గంలోనే వారిననుసరిస్తున్న ఉండటం వలన పిల్లల భవిష్యత్తు కూడా ఆగమౌతోంది. గత మూడు నాలుగు నెలల నుండి మండలంలో కోడిపందాలు, పేకాట, నెంబర్ల ఆట ఇలా అనేక రకాల వ్యసనాలు అడ్డూ అదుపు లేకుండా యధేచ్ఛగా సాగుతున్నాయి. పోలీస్ నిఘా లేకపోవడంతో విచ్చలవిడిగా కోడిపందాలు, పేకాట, నెంబర్ల ఆట విచ్చలవిడిగా సాగుతున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాల్లోని పెద్దలు సైతం ఉదయం లెగిస్తే ఈ దుర్యవసనాలకే ప్రాధన్యాతను ఇస్తూ తమ కుటుంబాలను పట్టించుకోకపోవడంపై మహిళలు బోరున విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టిపెట్టి ఇటువంటి ప్రభావం ఉన్న గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దుర్వ్యసనాలకు బానిసవుతున్న యువతను, తమ వలన జీవితాలను కోల్పోతున్న ఎన్నో కుటుంబాలను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు శ్రీసత్యసాయి గో మండపం గోశాల

*వైరా,మార్చి04,ప్రభాతవార్త:*

వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం దగ్గరలో ఉన్న వేద పాఠశాల ప్రాంగణంఓ సత్యసాయి గో మండపం గోశాలను పుట్టపర్తి శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రశాంతి నిలయం మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జె రత్నాకర్ ప్రారంభించి శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు డి.సుధాకర్‌రావు తెలిపారు. సత్యసాయి సేవా సమితి గత 20 సంవత్సరాలు పైగా వైరాలో అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత మూడు సంవత్సరాలుగా స్వామి అనుగ్రహంతో శ్రీసత్యసాయి వేద పాఠశాల నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వేద పాఠశాల ప్రాంగణంలో శ్రీసత్యసాయి గోమండపం గోశాలను మంగళవారం సాయంత్రం మూడు గంటలకు స్వామి వారి సంకల్పంతో ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. భగవాన్ శ్రీసత్య సాయిబాబా వారి దివ్య అనుగ్రహం ఆశీస్సులతో ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తూ సాయి తత్వాన్ని సత్య ధర్మశాంతి ప్రేమలను మానవాళికి అందిస్తూ అనే సమాజ సేవలు చేస్తున్నాయని అన్నారు. మానవాళికి అవసరమైన విద్య వైద్యం త్రాగునీటి రంగాల్లో శ్రీసత్యసాయి సేవలు నిశ్వార్ధంగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. గోమండపం గోశాల ప్రారంభోత్సవ



కార్యక్రమానికి గౌరవ అతిధులుగా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ సత్యసాయి సేవా సంస్థల నేషనల్ సర్వీస్ కోఆర్డినేటర్ ఎస్.కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల నిర్వాహకులు పి.వెంకట్రావు, ఎన్ఆర్ఐ వేదమూర్తి, బలుసు శాంబమూర్తి, వంగవీటి భాస్కర్‌రావు, పుతుంబాక సుభాష్, వైరా సత్యసాయి సేవా సంస్థల ముఖ్య సలహాదారు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సత్యసాయి సేవా సంస్థల సేవా మూర్తులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు

*హుజుర్‌నగర్ అర్బన్ మార్చి 4 ప్రభాతవార్త*

మద్యం సేవించి వాహనాలు నడపటం, ఇసుకను అక్రమంగా రవాణాలాంటి పలు నేరాలకు పడిన వివిధ వ్యక్తులకు సోమవారం హుజుర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జరిమానాలు విధించారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 14మంది వ్యక్తులకు, చింతలపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులకు గరిడేపల్లి పరిధిలో ఇద్దరు వ్యక్తులకు, హుజుర్‌నగర్ పరిధిలో 5గురు వ్యక్తులకు, మేళ్లచెర్వు స్టేషన్ పరిధిలో 5గురు వ్యక్తులకు మద్యం సేవించి వాహనాలు నడుపుతు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుపడ్డారు. చింతలపాలెం మండలంలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఇసుక రవాణా జరుపుతుండగా పట్టుపడ్డారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



*కారేపల్లి, మార్చి 4, ప్రభాతవార్త :*

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం దాడి చేసి పట్టుకున్న సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి జిల్లా సివిలన సప్లై డిప్యూటీ తహాశీల్దార్ విజయబాబు తెలిపిన వివరాల ప్రకారం కారేపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారని విశ్వసనీయ సమాచారంతో దాడి చేశామన్నారు. మండల పరిధిలోని బిక్యాతండా గ్రామంలో బానోతు విజయ, వాంకుడోత్ రాములు, వాంకుడోత్ బన్సీ, లావుడ్యా తండా గ్రామానికి చెందిన భూక్యాసాగర్, భూక్యా రాము, భూక్యా రామదాసులు తమ ఇళ్ళలో అక్రమంగా 17క్వింటాల రేషన్ బియ్యం నిల్వ చేసి పక్కదారి పట్టించేందుకు ఉంచారని విశ్వసనీయ సమాచారంతో దాడిచేసి బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నామన్నారు. బియ్యాన్ని పంచనామా నిర్వహించి దగ్గర్లోని రేషన్ డీలర్‌కు అందజేశామని, తర్వాత ఎమ్మెల్సీ పాయింట్‌కి తరలిస్తామన్నారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ.... ప్రభుత్వం పేదల కోసం అందజేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ దాడులతో సివిల్ సప్లై ఆర్ఐ ఏ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి సద్గురు అవధూతేంద్ర మందిర వార్షికోత్సవాలు

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

కామేపల్లిలోని సద్గురు అవధూతేంద్ర సరస్వతీ స్వామి సీతారామ రాధాకృష్ణ మందిర 29వ,వార్షికోత్సవాలు ఈ నెల 6నుండి 13వ,తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా 7రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో అఖండ హరే రామ నామ సంకీర్తన సాప్తాహం, ప్రతిరోజు హనుమాన్ చాలీసా పారాయణం, ప్రతిరోజు నగర సంకీర్తనతో పాటు ప్రముఖులు యోగిని చంద్రకాళీ ప్రసాద్‌మాతాజీ, శ్రీనివాస రామానుజదాసు, విశ్వంబరానందస్వామి, ఓరుగంటి గురుప్రసాద్ తదితర ప్రముఖులచే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ప్రజోపయోగమెప్పుడో...?

*ఆలోచన ఘనం...ఆచరణ శూన్యం*

*నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్..!*

*కొణిజర్ల,మార్చి04,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ప్రజావసరాల దృష్ట్యా పబ్బిక్ టాయిలెట్స్ నిర్మించి



నెలలు గడుస్తున్నా కనీసం ప్రారంభానికి నోచుకోని పరిస్థితి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామ ప్రధాన సెంటర్ రహదారి ప్రక్కన ప్రయాణీకులు సౌకర్యార్ధం వారి అవసరాల దృష్ట్యా గ్రామపంచాయతీ సర్పంచ్, అధికారులు, జనరల్ నిధులు కేటాయించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినా...కనీసం నెలలు గడుస్తున్నా కూడా ప్రారంభానికి నోచుకోకపోవడం ఆలోచన ఘనం ఆచరణ శూన్యం గాను, అన్నీ ఉన్నా ఏదోశని అన్నట్లు సామెతగా ఉంది. మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుండి ప్రజలు వస్తూ పోతూ ఉండటమే కాక ఇదే గ్రామం నుండి ఖమ్మం వైరా ప్రధాన రహదారి నుండి నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఎవరైనా ప్రయాణీకులు మూత్రవిసర్జనకు కనీసం పబ్లిక్ టాయిలెట్స్ లేక నానా ఇక్కట్లు పడాల్సిన పరిస్థితులు లేకపోలేదు. ఈ విషయమై పంచాయతీ అధికారులు కూడా ప్రారంభానికి చర్యలు చేపట్టకపోవడం విశేషం. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించినందున సంబంధిత అధికారులు సమస్యపై స్పందించి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన పబ్లిక్ టాయిలెట్స్‌ను ప్రారంభించి ప్రజోపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.




## వెలిసిన మావోయిస్టు బ్యానర్లు

చర్ల, ప్రభాతవార్త :



మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని మావోయిస్టు వాల్‌పోస్టర్లు బ్యానర్‌లు మండల కేంద్రంలోని లక్ష్మీకాలనీలో సోమవారం వెలిసాయి. మణిపూర్‌లోని మహిళలపై జరిగిన అవానీయ దాడులకు రాజహింస వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారి విధానాలకు పితృస్వామిక భావజాలాన్ని పెంచిపోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పోస్టర్‌లలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సభలు సమావేశాలు జరపాలని ఏవీఎంఎస్ వీఎంఎస్ పిలుపునిచ్చింది. ఈ మేరకు మండలంలో అక్కడక్కడ పోస్టర్‌లు బ్యానర్‌లు వెలిశాయి.

## మెడికల్ షాపుల్లో తనిఖీలు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలో గల అన్ని మెడికల్ షాపుల్లో సోమవారం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సంపత్ ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మెడికల్ షాపుల నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై వారికి అవగాహన కల్పించి మెడికల్ షాపులో విక్రయిస్తున్న మందులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా మందులను విక్రయించవద్దని, ప్రతి ఒక్క మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టు ఉండాల్సిందేనని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించవద్దని, మత్తు మాత్రలు అమ్మే సమయంలో వాటిని విక్రయదారుడు ఎందుకు ఉపయోగిస్తున్నాడో ఆరా తీసిన తరువాతనే విక్రయించాలని ఆయన తెలిపారు. అనంతరం నిబంధలను విరుద్దంగా నిర్వహిస్తున్న 10 దుకాణ నిర్వహకులకు నోటీసులు అందించినట్లు డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ సంపత్ తెలిపారు.

## 4 సీసీ కెమెరాలు వితరణ

భద్రాచలం, ప్రభాతవార్త :




ఇటీవల భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ పట్టణంలో ఉన్న అన్ని ఆటో యూనియన్‌లతో ఓ సమావేశం నిర్వహించి, ప్రతి ఆటో అడ్డాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాల్సిందిగా ఆయన సూచించడంతో పట్టణంలోని శ్రీనివాస నర్సింగ్ హోం అధినేత డా.మోహన్‌రావు స్పందించి 3 సీసీ కెమెరాలు, ఆర్టీసీ ఇన్ గేట్ ఆటో యూనియన్ సభ్యులు 1 సీసీ కెమెరాలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. నేరస్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 10 మందితో సమానమని, నిఘా వ్యవస్థను కాపాడటానికి భద్రాచలం పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలను వితరనగా అందించిన శ్రీనివాస నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు హర్షవర్ధన్, ఆర్టీసీ ఇన్‌గేట్ ఆటో యూనియన్ సభ్యులను, అదేవిధంగా సీసీ కెమెరాలు వినియోగంపై ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన కల్పించిన భద్రాచలం ట్రాఫిక్ సిబ్బందిని భద్రాచలం ఏఎస్పీ పంకజ్ అభినందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం అధ్యక్షుడిగా వేముల వెంకటేశ్వరరావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



లైఫ్ ఇన్సూరెన్స్ ఏంజెట్‌ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2924/2000 (ఎల్ఐఏఎఫ్ఐ) భద్రాచలం బ్రాంచ్ అధ్యక్షుడిగా వేముల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పులిగాల రమేష్, కోశాధికారిగా తుంగల రవి నియమితులయ్యారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా వీరిని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. సభ్యుల సంక్షేమం కోసం చర్యలు చేపడతానని తెలిపారు. భారతదేశంలో ఎల్ఐసీ పాత్రను వివరించారు. ప్రతి ఒక్కరూ ఇన్సరెన్స్ చేసుకోవాలని తద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి, రాధాకృష్ణ, రమేష్, శంకరయ్య, వీరభద్రారావు, తదితరులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో సిటీస్టైల్ జిమ్ మాస్టర్ టీం ప్రతిభ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::




భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు మాస్టర్ టీం ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి తెలిపారు. 59 కేజీల విభాగంలో ఎస్.భరత్‌కుమార్‌కు ప్రథమ స్థానం, 74 కేజీల విభాగంలో కే.కాశికుమార్‌కు ప్రథమ స్థానం, 105 కేజీల విభాగంలో ఎం.పవన్‌కు ద్వితీయ స్థానం, 105 కేజీల విభాగంలో బీ.ఆదిత్యకు తృతీయ స్థానం, 120 కేజీల విభాగంలో టీ.నితిన్‌కు ప్రథమ స్థానం, 74 కేజీల మహిళా విభాగంలో ఎం.భూమికకు ప్రథమ స్థానం, మాస్టర్స్ విభాగాలలో, మాస్టర్స్ వన్‌లో విభాగంలో 105 కేజీల విభాగంలో జీ.శోభన్‌నాయక్ ద్వితీయ స్థానం, మాస్టర్ టూ విభాగంలో, 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణాజీకి ప్రథమ స్థానం, మాస్టర్ 2 విభాగంలో, 74 కేజీల విభాగంలో పీ.రామకృష్ణకు ద్వితీయ స్థానం, అంతేకాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్, సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన ఎస్.భరత్‌కుమార్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

## మోటార్ సైకిళ్ళ దొంగ అరెస్టు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సోమవారం పట్టణంలో చోరీలకు పాల్పడి మోటార్ సైకిళ్ళ దొంగలను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ రికవీర చేయడం జరిగింది. పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై శ్రీనివాస్‌లు తెలిపిన వివరాల ప్రకారం .. భద్రాచలం ఏఎస్‌పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు భద్రాచలం కూనవరం రోడ్ ఎంవీఐ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ములుగు జిల్లా మంగపేట మండలం, బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన బొబ్బ సూర్యప్రకాష్, భద్రాచలం సీతారామనగర్ కాలనీకి చెందిన చిప్పల సత్యనారాయణ రాజు అనే వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవుట ప్రయత్నిస్తుండగా అనుమానంవచ్చి వారిని పట్టుకొని తనదైన శైలిలో విచారించగా, భద్రాచలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయం ముందు దొంగలించబడిన మోటార్ సైకిల్, చర్ల రోడ్, కొత్తమార్కెట్ వద్ద దొంగలించబడిన మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. దొంగతనానికి పాల్పడిన బొబ్బ సూర్యప్రకాష్, చిప్పల సత్యనారాయణ రాజు అను వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది.



## క్రికెట్ క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### -నెహ్రూకప్ వ్యవస్థాపకుడు తోటమళ్ళ బాలయోగి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



క్రికెట్ క్రీడాకారులు తమ ఆటలో మెలకువలు నేర్చుకోవడానికి అనేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాలను క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నెహ్రూ కప్ వ్యవస్థాఫకుడు తోటమళ్ళ బాలయోగి పిలుపునిచ్చారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య యువసేన ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా తోటమళ్ళ బాలయోగి మాట్లాడుతూ .. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో క్రికెట్‌కు ఎంతో ఆదరణ ఉందన్నారు. యువత క్రికెట్‌లో రాణించేందుకు ఆసక్తి చూపుతున్నారని,వీరికి ఇంకా అనేక అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు పొలమూరి బసవరాజు, తెల్లం నరేష్, కాపుల శ్రీను (ఏసు), అలీం, మణి, తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి లోనుకాకుండా ఇష్టపడి చదివితే విజయం మీదే

### -ట్రాఫిక్ ఎస్సై ఎస్.మధుప్రసాద్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్ధులకు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చేతులమీదుగా విద్యార్ధులకు సాయంత్రం స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే ప్రతి విద్యార్ధిని జీవితంలో 10వ తరగతి ఉత్తీర్ణత అతి ముఖ్యమని, విద్యార్ధుల భవిష్యత్తుకు పునాది వంటిదని, విద్యార్ధులు చదువే క్రమంలో ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి ప్రణాళికతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి మాట్లాడుతూ .. 10వ తరగతి విద్యార్ధులకు 12 రోజులకు సాయంత్రం సమయంలో అవసరమైన స్నాక్స్‌ను ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకారం అందించిన ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.రమా, జే.పద్మ, స్వామి, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి చైతన్య, బూరం నవీన్, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సభకు స్థల పరిశీలన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఈ నెల 11న బూర్గంపహాడ్‌లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో స్థలం పరిశీలించారు. పినపాక నియోజకవర్గం పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య,డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, మాజీ జడ్పీటీసీ నియోజకవర్గ యువజన నాయకుడు బట్టా విజయ్‌గాంధీలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్, భజన సతీష్, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వ రరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, నాగిరెడ్డి, కాటం వెంకట్రాంరెడ్డి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ సేవ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించండి



ఖమ్మం మార్చి 04, ప్రభాతవార్త

మీ సేవలకు 2018లో పెంచాల్సిన కమీషన్ ను నేటి వరకు పెంచలేదని, మీరైనా చొరవ చూపి మీ సేవ ఆపరేటర్ల కోసం కమీషన్ పెంచాలని నూతన ఇఎస్‌డిగా బాధ్యతలు స్వీకరించిన రవి కిరణ్‌కు తెలంగాణ మీ సేవ జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈఎస్‌డి కార్యాలయంలో ఆయన్ను కలిసి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 2012 నుండి మీ సేవల ద్వారా ప్రజలకు సేవలందించడం కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రయోగాత్మకంగా మీ సేవలకు రూపకల్పన చేయగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మీ సేవ లక్ష్యంగా వినియోగదారులకు మెరుగైన సేవలను అందించగా దాని వలన ప్రభుత్వానికి గుర్తింపు వచ్చింది తప్ప ఆపరేటర్లు మాత్రం తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని, కమీషన్ను 2018లో పెంచుతామని హామీ ఇచ్చి ఐదేళ్ళు పూర్తవుతున్నా నేటి వరకు చాలీ చాలని కమీషన్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఈఎస్‌డి పేరుతో వచ్చే అరా కొరా కమీషన్ కూడా కట్ చేస్తున్నారని తక్షణమే ఈఎస్‌డిని వినియోగదారుడిపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ అధ్యక్షుడు బైరా శంకర్, తెలంగాణ మీసేవ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావిపాటి దేవేందర్, బాలరాజు, కాశా, రాయల నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరి మహ్మద్అబ్దుల్ మోహిద్, గుట్టమీద రాములు, ఏ. రాఘవేంద్రరావు, యం. శంకర్, శ్రావణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్‌కు టీడీపీ నాయకుల నివాళి



మధిరరూరల్, మార్చి 4, ప్రభాతవార్త:


తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి భర్త ఎంవీ.ప్రసాద్ ఇటీవల మృతిచెందగా ఆయన దశదినకర్మలు సోమవారం నిర్వహించారు. ప్రసాద్ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేకూరి శేఖర్‌బాబు, వేమూరి సునీల్‌కుమార్, దోమందుల సామేలు, మల్లాది హన్మంతరావు, మార్నేడి పుల్లారావు, రావూట్ల సత్యనారాయణ, చెరుకూరి కృష్ణారావు, మాదల నర్సింహారావు, మేడేపల్లి రాణి, మాదల రాంబాబు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం సతీష్ కుమార్

పినపాక, మార్చి 04, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ మండల నూతన అధ్యక్షులుగా ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన గడ్డం సతీష్ కుమార్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీలో కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా బుస్సి శ్రీను, మరికొంతమందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు గడ్డం సతీష్




## మధిర శివాలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన



మధిరరూరల్, మార్చి 4, ప్రభాతవార్త:

ఈనెల ఎనిమిదోతేదీ జరుగనున్న మహాశివరాత్రి సందర్భంగా మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాట్లను మధిర సీఐ డి.మధు, టౌన్‌ఎస్‌ఐ సంధ్యలు పరిశీలించారు. భక్తుల రాక సందర్భంగా అవసరమైన వసతులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వంశీకృష్ణ, రవి, మాగం ప్రసాద్, జహంగీర్, రహీం, బాహాటం శ్రీనివాసరాజు, వనజా పాల్గొన్నారు.


## టీజీటీకి ఎంపికైన బాజోజు శృతి

మధిరరూరల్, మార్చి 4, ప్రభాతవార్త:




మధిరకు చెందిన బాజోజు శృతి టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా ఎంపికైంది. ఈమె భర్త బాజోజు జ్ఞానేశ్వరచారి కలకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శృతి డిగ్రీ చదువుతూ ఉన్నప్పుడే పెళ్లి అయినప్పటికీ భర్త జ్ఞానేశ్వరచారి, తండ్రి చిలకమర్రి రామకృష్ణ ప్రోత్సాహంతో ఎంఏ ఇంగ్లీష్, బీఈడ్, టెట్‌లలో ఉత్తమ ప్రతిభ కనపరిచి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన శృతిని ఎంఈవో వై.ప్రభాకర్, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, సీహెచ్‌వీ.రవి, ఎండీ.రఫీ అభినందించారు.

## అగ్నిప్రమాదంలో సుబాబుల్ దగ్ధం



మధిరరూరల్, మార్చి 4, ప్రభాతవార్త:

మధిర మండల పరిధిలోని దెందుకూరులో 20ఎకరాల్లోని సుబాబుల్ తోట అగ్నిప్రమాదానికి గురైంది. గ్రామంలోని తీర్థాల సత్యనారాయణ, వాసిరెడ్డి సీతాపతి, కొంగర రంగయ్య, వాసిరెడ్డి శ్రీనివాసరావు అనే రైతులకు చెందిన 20ఎకరాల్లోని సుబాబుల్ పంట అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. అగ్నిప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.20లక్షల మేర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం నుంచి తమకు పంట నష్టాన్ని అందించాలని రైతులు కోరారు.



# సీతారామ ప్రాజెక్టుపై మంత్రి పొంగులేటి రివ్యూ

***11న భద్రాద్రికి సిఎంరాక - ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం - నియోజక వర్గ సమీక్ష సమావేశంలో మంత్రి***

***బాంబు బ్లాస్టింగ్‌లను సింగరేణి ఆదుకోవాలి -మైనింగ్ శాఖ అధికారులపై మంత్రి పొంగులేటి ఆగ్రహం***

సత్తుపల్లి, మార్చి 4, ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి గోదావరి జలాల ద్వారా రైతులకు సాగు నీరు అందించాలని నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టినటు వంటి సీతారామ ప్రాజెక్టు పనుల తీరుపై ఈనెల 11తేదిన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించతలపెట్టినట్లు రాష్ట్ర





గ్యారెంటీ పథకాల్లో భాగంగా



రెవిన్యూ,గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి పొంగులేటి ఎంఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర హించారు.సమీక్ష సమావేశంలో ఆయాశాఖల అధికారులు ప్రగతినివేదిక వివరించగా సీతారామ ప్రాజెక్టు ఈఈ సురేష్‌బాబు నియోజకవర్గంలోని యాతాలకుంట గ్రామ సమీపంలో టన్నెల్ 300మీటర్లు పనులు పూర్తయ్యాయని నిర్వాసితులకు రూ.12.50కోట్లు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని ఆయన వివరించగా మంత్రి స్పందిస్తూ సీతారామ ప్రాజెక్టు పనితీరుపై ఈ నెల11న ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో సమీక్ష సమావేశం నిర్వహించతలపెట్టారని అందుకు ఈ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి సూచించారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు ఇప్పటి వరకు 4గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని 5వ గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఆరోజు ముఖ్యమంత్రితోటి భద్రాచలంలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అధికారులు సమీక్ష సమావేశంలో తమ శాఖల నివేదికలను అదికారులు వివరించగా మైనింగ్‌శాఖ తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్ర ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా రవాణా అవుతుంటే నియంత్రించలేకపోతున్నారని ఆశాఖ అధికారిపై మండిపడ్డారు.ఆంధ్ర నుంచి ఈ మట్టి ఏ ప్రాంతం నుంచి వస్తుందో పోలీస్‌శాఖ సహకారంతో నియంత్రణ చేయాలని సంబంధిత మైనింగ్ ఈడిని మంత్రి సూచించారు.అదే విధంగా ఇరిగేషన్‌శాఖ,అటవీశాఖ,ఆర్‌డబ్యూసి శాఖల తీరువట్ల మంత్రి సున్నితంగా మందలించారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అందుకు అధికారులు ఇందిరమ్మపాలన కోసం అందరూ పనిచేయాలని అన్నిశాఖల అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ రాక ముందు రైతులకు పిల్లిపెసర, జీనుగు విత్తనాలను వ్యవసాయశాఖ అధికారులు అందించాలని మంత్రి కోరారు.ప్రభుత్వ పాఠశాలలు పాఠశాలల్లో పిల్లల తల్లిదండ్రులకు మెరుగైన విద్య అందించే విధంగా అధికారులు నమ్మకం కలిగించాలని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లకు ఆ సంస్థ నష్టపరిహారం అందజేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.ధరణిలో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్ష45వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడానికి ప్రత్యేక డ్రైవ్‌చేపట్టినట్లు మంత్రి తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంత్రిని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, కల్లూరు ఆర్‌డివో శ్రీనివాస్,ఎన్ఎస్‌పి ఎస్సి ఆనంద్‌కుమార్, చంద్రమౌళి,అగ్రికల్చరల్ ఏడివిజయనిర్మల పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సృజలారాణి, కౌన్సిలర్స్ మౌలాలి, రాంబాబు,పద్మజ్యోతి, సొసైటి ఉపాధ్యక్షుడు చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు జలగం నరసింహారావు, దొడ్డా శ్రీనివాస్,ఎండి కమల్‌పాషా, భరత్, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు



చంద్రుగొండ, మార్చి 4 - ప్రభాతవార్త:

వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలపై సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయితో సమావేశమై చర్చించారు. మండలంలో మొత్తం 245 చేతిపంపులు ఉన్నాయని, అందులో 183 పనిచేస్తున్నాయని, మిగిలిన వాటిని రిపేర్లు చేయిస్తామన్నారు. 46 ఓవర్‌హెడ్ ట్యాంకులు, మరో 55 డైరెక్టు పంపింగ్ సిస్టంల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మద్దుకూరు, తుంగారం, రావికంపాడు, తిప్పనపల్లి నరగామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ఎంపీపీ గ్రాంట్ ద్వారా రూ.5.80 లక్షల నిధులు కేటాయించామన్నారు. రూ.34.5 లక్షల నిధుల కోసం ఎమ్మెల్యే గ్రాంట్ కోసం ప్రతిపాదనలు చేశామని అన్నారు. సదరు నిధుల కేటాయింపునకు ఎమ్మెల్యే సానుకూలంగా ఉన్నారని అన్నారు.

## చుక్కలు వేసే ప్రక్రియ చక్కగా నడుస్తుంది

చంద్రుగొండ, మార్చి 4 - ప్రభాతవార్త:



జిల్లాలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చక్కగా నడుస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష అన్నారు. సోమవారం ఆమె మండలంలో పర్యటించారు. బస్టాండ్ వదనద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో ట్రాన్సిట్ పాయింట్లను పరిశీలించారు. చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం మద్దకూరు పల్లె దవాఖానాను సందర్శించి రికార్డులు పరిశీలించారు. బెండాలపాడు శివారులోని ఎర్రబోడు, మద్దుకూరు శివారులోని మంగళిబోడును సందర్శించి గొత్తికోయ ఆదివాసీలతో మాట్లాడారు. వారిని అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పోలియో చుక్కలు వేశారా అని ఆదివాసీ మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ, సిబ్బంది ఎండీ ఇమాం, శోభ, లక్ష్మి, ఆశా వర్కర్లు రమణమ్మ, పుణ్యవతి, ఆక్యులయ్య, ఎర్రగుంట పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక, హెచ్‌ఈవో కృష్ణయ్య, ఏఎన్ఎం సుశీల పాల్గొన్నారు.

## జీరో విద్యుత్ బిల్లులు రావడం పట్ల హర్షం



జూలూరుపాడు, మార్చి 4 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ ప్రక్రియ జీరో బిల్లింగ్ రావడం పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం జూలూరుపాడులో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, వేల్పుల నరసింహారావు, సుమంత్, పోతురాజు నాగరాజు, మిర్యాల కిరణ్‌కుమార్, మూడుగుల నాగరాజు, ఎస్‌కే మైబు, గోలి సిలవరాజు, మంద దేవేందర్, పోతురాజు మరియమ్మ, మంద లక్ష్మి, పోతురాజు వెంకటమ్మ, గార్లపాటి నరసమ్మ, కత్తి సుశీల, వేలునపల వెంకటమ్మలు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి4 - ప్రభాతవార్త:

జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై జగిత్యాల వెళ్తున్న డాక్టర్ పర్సా రాంబాబును కలెక్టర్ ప్రియాంక ఆల సోమవారం వీడ్కోలు పలికారు. సోమవారం ఉదయం విధుల నుంచి ఆయనను విడుదలచేశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి సన్మానించి మొక్కను అందజేశారు.



## మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త:

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేఉయాలని పార్టీ శ్రేణులందరినీ సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తోట దేవీప్రసన్న పాల్గొన్నారు.

## పట్టాదారులకు ముందు స్థలం చూపించండి

### - నంబర్లు వేసి స్థలాలు కేటాయించాలి : కామేష్



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త:

గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు లేని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను నంబర్లు వేసి చూపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి యెర్రా కామేష్, సేవ్ కొత్తగూడెం - సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలో ఇల్లు లేని వారికి కేటాయించిన స్థలాలను లబ్ధిదారులతో కలిసి సందర్శించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో లబ్ధిపొందే ఉద్దేశంతో ఎన్నికలకు ముందు హడావుడిగా ఇంటి స్థళాలకు పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్థలాలను లబ్ధిదారులకు అప్పగించకపోతే పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగు ప్రదీప్, సాయి, గౌస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వే



చంద్రుగొండ, మార్చి 4 - ప్రభాతవార్త:

ధరణి సమస్యలపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేకు శ్రీకారం చుట్టారు. ధరని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో సోమవారం తహసీల్దార్ జగదీశ్వర్, ఆర్ఐ అమర్, సర్వేయర్ యాకూబ్‌ఆలీలు పర్యటించారు. మొత్తం 68 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ప్రదానంగా విస్తీర్ణం, సర్వే నంబర్లు మార్పు తదితర సమస్యలున్నాయని, ఈ నెల 9వ తేదీ వరకు పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.




## జేవీఆర్‌వోసీ ఉద్యోగుల సమస్యలపై చర్చించిన రజాక్



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త:

సత్తుపల్లి జేవీఆర్‌వోసీ సీహెచ్‌పీ డీజీఎం సోమశేఖర్‌ను ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలిసి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఇన్సెంటీవ్, క్యాంటీన్, డస్ట్ అలవెన్సు, లిఫ్ట్ ఇతర సమస్యల గురించి చర్చించారు. డీజీఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ నాయకులు నాగేశ్వరరావు, నాగేంద్రరావు, నగేష్, నాగయ్య, రామారావు, బాలాజీ, క్రాంతికుమార్, కోటి, మురళి, శ్రీధర్, రాజేందర్, రమేష్, సతీస్, రవికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రజాక్



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌ను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. సత్తుపల్లిలో నఇర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటిని కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ బీజేపీ ప్రభుత్వం నుంచి దేశాన్ని కాపాడుకుందాం



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త:

సోమవారం నాడు జిల్లా కేంద్రంలో మంచికంటి భవన్‌లో జరిగిన సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రభుత్వమని, దాని నుంచి దేశాన్ని కాపాడుకుందామని, ప్రజలకు పిలుపునిచ్చారు. గత అనేక సంవత్సరాలుగా రైతులు కనీస మద్దతు ధరల చట్టం కోసం పోరాడుతున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతుల పక్షాన లేకుండా బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు అప్పగించే నూతన చట్టాలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సమావేశంలో రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు కనకయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పాల్వంచ రూరల్, ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో భద్రాచలం ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం చేసేందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా సోమవరం శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణంతో పాటు చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు కేటాయించేలా చొరవ చూపాలని ఆలిండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ప్రహరీగోడ నిర్మాణానికి



తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణ, సంఘం ప్రతినిధులు కాల్వ భాస్కర్‌రావు, కాల్వ ప్రకాశరావు, రాజేంద్రకుమార్, కాల్వ దేవదాసు, కొత్తపల్లి సోమయ్య, గొడ్ల మోహన్‌రావు, దాసరి నాగేశ్వరరావు, ఎలుక రామస్వామి, బండి చిన్న వెంకటేశ్వర్లు, కత్తి శ్రీను, కటుకూరి వెంకటేశ్వర్లు, బరిగడ దేవదానం, వాసుమళ్ళ సుందర్‌రావు, పెంకె శ్రీను, బండి లక్ష్మణ్, గజ్జి శ్రీనివాస్, మిరానయల వెంకటేశ్వర్లు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి శ్రీను, వంగలపుడి శ్రీను, దాసరి యాకయ్య, కాల్వ రామారావు, బట్టు ఫ్రాన్సిస్‌లు పాల్గొన్నారు.




## బాధ్యతలు చేపట్టిన జిల్లా అధికారులు





కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి4 - ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన జిల్లా అధికారుల బదిలీల్లో భాగంగా జిల్లాకు కేటాయించిన అధికారులు సోమవారం తమతమ స్థానాల్లో విధుల్లో చేరారు. జిల్లా ఆర్‌టీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ, జిల్లా ఉద్యాన అధికారిగా సూర్యనారాయణ, భద్రాచలం ఆర్డీవోగా దామోదర్‌రావులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు కలిసి కట్టుగా పనిచేసి జిల్లా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జూలూరుపాడు, ప్రభాతవార్త:



మండలంలోని మాచినేనిపేట తండా గ్రామం సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బేతాలపాడు గ్రామానికి చెందిన వ్యక్తికి గాయాలయ్యాయి. అదే సమయంలో అటు వైపుగా వెళ్తున్న జూలూరుపాడు ఎస్సై జీవన్‌రాజు స్పందించి వెంటనే 108 వాహనంలో వైద్యం కోసం కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుకు సీఎంతో మాట్లాడతా



జూలూరుపాడు, మార్చి 4 - ప్రభాతవార్త:

మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి నా శక్తిమేర మున్నూరు కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యేను సోమవారం కలిసి వినతి పత్రం అందించారు. మున్నూరు కాపు న్యాయమైన హక్కుల సాధన కోసం వినతి పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతీ ఏటా రూ.5 వేల కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మురళి, రామిశెట్టి రాంబాబు, గోపు రామకృష్ణ, తాటికొండ వెంకటరాం ప్రసాద్, మల్లెల నాగేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, ఉసికల వెంకటేశ్వర్లు, పగడాల అఖిల్, పాలెపు భద్రయ్య, వడ్డే నరసింహారావు, తోట శ్రీను, పపిన్ని వెంకయ్య, పాపిని జనార్ధన్, చౌడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలి

పాల్వంచ రూరల్, మార్చి4 - ప్రభాతవార్త:



సీఎం రేవంత్‌రెడ్డి, ఆదివాసీ గిరిజన మంత్రి సీతక్కకు అలాగే గిరిజన ఎమ్మెల్యేలు, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించాలని, ఐదవ షెడ్యూల్ ఆర్టికల్ 244(1) పార్ట్ ఏ,బీ,సీ, జీవోనంబర్ 3 ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక గిరిజనులకు వందశాతం నియామకాలతో పాటు ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని టీఎస్‌టీటీఎఫన మండల జనరల్ సెక్రటరీ నూనావత్ బిక్షం అన్నారు. జీవోనంబర్ 3, 2000 సంవత్సరం ప్రకారం ఈ విషయాలు సారముగా 5వ షెడ్యూల్ ఆర్టికల్ 244(1) భాగం, ఏ,బీ,సీ అలాగే డీ ల ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులు నివాసం కాని, నియామకం కానీ, భూముల క్రయ విక్రయాలు కాని జరపకూడదని, అవి ఈ ఆర్టికల్ నిర్దేశిస్తుందని, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అప్పటి ప్రభుత్వం 1/70 అనే యాక్టును తీసుకురావడంతో 5వ షెడ్యూల్ ఏరియాలో అన్ని అధికారాలు ఆదివాసీ గిరిజనులకు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ 5లో నియామకాలు, ప్రమోసన్లు గిరిజనేతరులకు కల్పించకూడదని స్థానిక గిరిజన ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన దిండిగల



పాల్వంచ అర్బన్, మార్చి4 - ప్రభాతవార్త:

ఇటీవల మరోసారి రాజ్యసభ సభ్యునిగా బీఆర్ఎస్ పార్టీ నుంచిఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చాన్ని అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగల రాజేందర్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు కలిపి తమ అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేంత వరకు, కేసీఆర్ సూచన మేరకు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.

## రేషన్‌బియ్యం పట్టివేత

పాల్వంచ క్రైం, మార్చి 4 - ప్రభాతవార్త:

అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ ఎస్సైదాడులు నిర్వహించారు. పాల్వంచ మండలం నాగారం గ్రామానికి చెందిన చౌవగని తిరుమలరావు తన ఇంటి బయట రేకుల కింద 650 కేజీల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి 13 బస్తాల సూపర్‌సంచి బస్తాలు స్వాధీనం పర్చుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

## పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం రూ.10 వేలు ఆర్థికసాయం



పాల్వంచ అర్బన్, మార్చి 4 - ప్రభాతవార్త:

పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న ఉన్నత ఆశయంతో మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సీపీఐ పట్టణ కార్యదర్శి సాయిబాబు ముందుకు రావడం అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణంలోని రాంనగర్‌కు చెందిన పేద విద్యార్థిని సురకాసుల రత్నమౌనిక బీటెక్ రెండవ సంవత్సరం చదువుతోంది. చదువకు ఆటంకం ఏరనపడకూడదని బీటెక్ పూర్తయ్యేంత వరకు ప్రతీ సంవత్సరం రూ.10 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు ఉన్నత చదువుల కోసం అడుసుమిల్లి సాయిబాబు మామయ్య అత్తయ్యలు వెంపటి నరసింహారావు, అనసూయమ్మల జ్ఞాపకార్థంగా ఎమ్మెల్యే కూనంనేని చేతుల మీదుగా విద్యార్థి తల్లి పావనికి అందించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, వీసంశెట్టి విశ్వేశ్వరరావులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ



పాల్వంచ అర్బన్, మార్చి 4 - ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో పాల్వంచ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, స్కేల్, పెన్నులు పంపిణీ చేశారు. క్లబ్ సెక్రటరీ మాడిశెట్టి రాజమనోహర్ పుట్టినరోజు సందర్భంగా 90 మంది విద్యార్థులకు వీటిని అందించారు. త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు నగదు బహుమతిని అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరుద్ర సత్యనారాయణ, చేపూరి బ్రహ్మాచారీ, హెచ్‌ఎం బుచ్చిరాములు, పుట్టా నాగేశ్వరరావు, కాట నవీన్, పోట్రు సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే

పాల్వంచ అర్బన్, మార్చి 4 - ప్రభాతవార్త:

పాల్వంచ మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన జాతీయ పెన్షనర్స్‌డే నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు బ్రహ్మాచారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ హాజరవుతారని, ఉదయం 9.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో పాల్వంచ విశ్రాంత ఉద్యోగులు, జిల్లా కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 క్లరికల్ సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభం

## - పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు



**కొత్తగూడెం, మార్చి4 - ప్రభాతవార్త:** నూతనంగా జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 క్లరియల్ స్టాఫ్‌కు ఇండక్షన్ (అవగాహన సదస్సు) శిక్షణ తరగతులను సోమవారం నుంచి ప్రారంభించారు. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని మాట్లాడుతూ... జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో, నిబద్ధతతో, పనిని ప్రేమించినట్లైతే వారు తమకు కేటాయించిన విధులకు తప్పక న్యాయం చేస్తారని తెలియజేశారు. అలాగే గతంలో సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు అప్పుడు ఉన్న సింగరేణి ఉద్యోగులందరూ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో అందరూ కలిసికట్టుగా అంకితభావంతో పనిచేస్తూ సింగరేణి సంస్థను లాభాలలోకి తీసుకొచ్చారని అన్నారు. ఇదే స్ఫూర్తితో మీరు కూడా కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, ఎంవీటీసీ మేనేజర్ బీవీఎస్ శర్మ, ఎస్ఎంఎంసీ చంద్రశేఖర్, డీవైపీఎం శ్రావణనకుమార్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఐడీవోసీలో సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 4 - ప్రభాతవార్త:**



సోమవారం నాడు జిల్లా ఐడీవోసీ కార్యాలయంలో ప్రజలు, సిబ్బంది కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలందరూ పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోవాలని, అక్కడ లభించే బీమా పాలసీలలో సభ్యులుగా చేరి తమ భవిష్యత్తుపై భద్రత ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ పోస్టాఫీస్‌లో సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, మనీ ఆర్డర్, రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్టు సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గన్యా, పోస్టల్ సూపరింటెండెంట్ ఖమ్మం రవికుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కొత్తగూడెం రంజిత్‌కుమార్ చౌదరి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, పోస్టు మాస్టర్ ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ అసిస్టెంట్లకు ఇండక్షన్ ట్రైనింగ్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పైలట్ కాలనీలోని ఎంవీటీసీ కార్యాలయంలో సోమవారం ఇటీవల నూతనంగా నియామకమైన జూనియర్ అసిస్టెంట్లకు ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 8 వరకు ఇండక్షన్ ట్రైనింగ్ ఉంటుందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. తొలుత అంతర్గత ఉద్యోగులు నూతనంగా జూనియర్ అసిస్టెంట్లుగా నియామకమైన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం క్వాలిటీ వెంగల్‌రావు, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 5,6 దశలలో భద్రతపై అవగాహన ర్యాలీ



**పాల్వంచ, మార్చి4 - ప్రభాతవార్త:** కేటీపీఎస్ 5,6 దశలలో సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నుంచి10వ తేదీ వరకు నిర్వహిస్తున్న 53వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి ముందస్తు సన్నాహక సేఫ్టీ ర్యాలీని నిర్వహించారు. కేటీపీఎస్5,6 దశల సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఎస్ఈలు, సీనియర్ ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అసోసియేషన్ల ప్రతినిధులు కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈతో పాటు ఎస్పీ విజిలెన్స్ ప్రతాప్, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పి.కృష్ణ, ఎస్ఎఫన ఏసీ అప్పాజీ, ఇన్‌స్పెక్టర్ రత్నారావు, డీఈ సమ్మయ్య, ఏడీఈలు నాగయ్య, శేషసాయి, ఏఈలు, ఫైర్ ఆఫీసర్ వై.శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాకృష్ణ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించిన మహిళ

## - మూడు ప్రభుత్వ ఉద్యోగాలు కైవసం



**జూలూరుపాడు, మార్చి 4 - ప్రభాతవార్త:**



పట్టుదలతో కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించింది మండలానికి చెందిన ఓ వివాహిత యువత నిరూపించింది. జూలూరుపాడుకు చెందిన ఓ వివాహిత యువతి ప్రస్తుతం ఒక్క ఉద్యోగం రావడమే కష్టంగా మారిన తరుణంలో ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు తన ఖాతాలో వేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... జూలూరుపాడుకు చెందిన గోసుల సౌజన్య భరనత మద్దెబోయిన శ్రీనివాసరావు ఎంఎస్సీ బీఈడీ లెక్కలు పూర్తి చేశ్శాడు. ఇరువురికి ఉద్యోగ అవకాశాలు రాకపోవడంతో నిరాశ చెందకుండా హైదరాబాద్‌కు వెళ్లి ప్రైవేట్ పార్ట్‌టైం లెక్చరర్ చేసుకుంటూ కష్టపడి భరనత సహకారంతో రెండు సంవత్సరాలు కోచింగ్ తీసుకుంది. 2023 ఆగస్టు నెలలో జరిగిన గురుకుల బోర్డు ప్రకటించిన లెక్చరర్, పీజీటీ, టీజీటీ పరీక్షలు రాసింది. రాసిన మూడింట్లలో 12, 11, 17 ర్యాంకులు సాధించింది. మూడు ప్రభుత్వ ఉద్యోగాలను తన ఖాతాలో వేసుకుంది. పట్టుదలతో తన భర్త శ్రీనివాసరావు సహకారంతో బంధువుల తోడ్పాటుతో ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని సౌజన్య పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్‌గా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు.

# బీటీపీఎస్‌లో భద్రత వారోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :**



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో సోమవారం 53వ జాతీయ భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా భద్రతా పరికరాలు ధరించి ప్రమదాలు నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఇంజినీర్లు, కార్మిక సంఘాల నాయకులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరిని అభినందించిన అవుట్‌సోర్సింగ్ జేఏసి నేతలు

**ఖమ్మం, మార్చి 4, ప్రభాతవార్త:-** నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఏలూరి శ్రీనివా సరావును ఖమ్మంజిల్లా అవుట్ సోర్సింగ్ జెఏసి సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను తెలియజేశారు. దీనిలో భాగంగా అవుట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేయాలన్నారు. హెచ్ఆర్ పాలసీ ప్రభుత్వం ద్వారా ఇప్పించాలన్నారు. ఈ సమస్యలను ముఖ్య మంత్రి



దృష్టికి తీసుకువెళ్లాతమని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా అవుట్‌సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు బుర్రివినోద్‌కుమార్, కార్యదర్శి పి.ప్రవీణ్, ట్రెజరర్ ఎండి హల్లి పాషా, నాగుల్‌మీరా, చందు, ఎండి జహీర్, రమణ, నవీన్, హరిష్, చంద్రశేఖర్, శేషు, సతీష్ తదితరులు వివిధ శాఖలు వారు పాల్గొన్నారు.

# సిపిఐఎంఎల్ మాస్‌లైన్ మహాసభలు ప్రారంభం





## అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సుభాష్‌దేవ్

**కార్పొరేషన్,మార్చి3, ప్రభాతవార్త:**

సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ ప్రజాపంధా ఆల్ ఇండియా యూనిటీమహాసభలు సోమవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐఎంఎల్ కేంద్రకమిటి కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్కృతిక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా అని రెడ్ సెల్యూట్, బాంబుల వర్షం కురిసినా బారిపిరంగులు మోగిన ఎత్తిన జెండా దించకోయ్ అరుణ పతాకంకు జైపాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు.ప్రతినిధులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పిడి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సాంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేసిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్‌గా ఏర్పడటం అభినందనీయమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాల ఉపయుక్తం అవుతుందన్నారు. మారుతున్న బారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్‌గా ఏర్పడటం అభినందనీయమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు.అంతర్జాతీయ ఉద్యమానికి కూడాచాలా ఉపయుక్తం అవుతుందన్నారు. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ మూడు విప్లవపార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖ చిత్రంలో కూడా ఇది వస్తుందన్నారు. ఇరు దేశాలలో ప్రజలు మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు.భారత్‌లోని బహుళ విధానం స్ధానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నదన్నారు. నేపాల్‌లో నిరంకుశ రాచరికం పునరుద్దరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. భారత్‌లో ఆర్ఎస్ఎస్ నిరంకుశత్వాన్ని నెలకొల్పటానికి ధర్మంపేరు మీద ప్రయత్నిస్తున్నారన్నారు.

వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్యపోరాటాలు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటి కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదే విధంగా సిపిఐఎంఎల్ రెడ్‌ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మన్ కమీషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదే విధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు. మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహర్లు అర్పిస్తూ శ్రద్దాంజలి ఘటించారు.

మాసాల వేదిక మీద యూనిటి మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదిప్‌సింగ్, ఠాగూర్, పోటురంగారావు, సుభాష్‌దేవ్, సంజయ్‌సింగ్,దేవత శర్మ, కె.రమా, కేజి.రామచందర్ తదితరులు వేదిక మీద ఆసినులైనారు.మహాసభ హాలు నినాదాలతో కూడిన ఫ్లెక్సీలతో అలంకరించినారు.






# మార్కెట్‌లో జెండాపాటకు, కొనుగోలు ధరలకు భారీ వ్యత్యాసంపై చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:-**



ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు, కొనుగోలు ధరలకు మద్య భారీ వ్యత్యాసం ఉంటోందని తెలంగాణ రైతు సంఘం జిలా ్ల కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్‌ను సందర్శించి రైతుల నుంచి కొనుగోలు వివరాలు, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శిబొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు, కొనుగోలు ధరలకు సంబంధం ఉండటం లేదని, జెండాపాట తేడా వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వ్యాపారులు కొనుగోలు ధర 14వేల రూపాయలకే అనటంతో కొందరు రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన మిర్చి బస్తాలను తిరిగి ఇళ్లకు తీసుకువెళుతున్నారని అన్నారు.ఈ వ్యవసాయ సీజన్‌లో తెగుళ్ళు, వర్షం ప్రభావంతో మిర్చి పంట దిగుబడి తగ్గిందని, నాణ్యత పేరుతో రైతులకు ధరలో కోత విధిస్తున్నారని, కొనుగోలు ధరలో భారీ వ్యత్యాసం లేకుండా ప్రభుత్వం, జిల్లా మంత్రులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డితో మిర్చి రైతుల సమస్యలు, ధర వ్యత్యాసంపై చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కర్‌రావు, ఎస్‌కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగసులోచన, ఎస్‌కెబాబు,రైతులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రజావాణి

**కార్పొరేషన్,మార్చి 4, ప్రభాతవార్త:-**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ సందర్భంగా సోమ వారం అసిస్టెంట్ కమీషనర్ సంపత్ కుమార్ సారధ్యంలో జరిగి ంది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ కంప్లైంట్స్ ఎక్కు వగా వచ్చా యని, వాటన్నింటిని సంబంధిత ఆర్ఐలకు చెప్పి త్వరగా పరిష్క రించాలని ఆదేశించడం జరిగింది. మిగతా డిపా ర్ట్‌మెంట్ కంప్లైంట్స్ సంబంధిత డిపార్ట్‌మెంట్స్ అధికారులతో మాట్లాడి ఆ కంప్లైంట్స్‌ని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

## ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన వినీల



**కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:**

నగరంలోని టేకులపల్లి కెసిఆర్ టవర్‌లో నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంప ి కయ్యారు. ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టిజిటి,పిజిటి, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులలో ఘన విజయం సాధించారు. తండ్రి కత్తుల వీర నరసింహ 2011లో మృతి చెందారు. వీరిది పేద కుటుంబం, తల్లి వెంకటలక్ష్మి చిన్నపాటి హోటల్ నిర్వహిస్తుంది.రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం వీళ్లది. సోదరి వివేక ఎంఏ తెలుగు చదివారు. కత్తుల వినీల డిగ్రిలో బిఈడి ఎంఏ ఆంగ్లం,ఎల్ఎల్‌బి ఎంఏ సోషియాలజి పూర్తి చేశారు. రఘునాధపాలెం మైనార్టీ గురుకుల విద్యాలయంలో పొరుగు సేవల ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేశారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



### నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:-**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి 11,062 ఉద్యోగ నియకాలను చేపట్టినందుకు సోమ వారం తన నివాసంలో నగర కాంగ్రెస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆసెంబ్లీ ఎన్నికల హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల సమయం లోనే 90శాతం పూర్తి చేసిందని,ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు రూపు కార్యచరణలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో వెనకడుగు వేయడం లేదని తెలియ జేశారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటించిన ప్రభుత్వం 11062 ఉద్యో గ నియమాకాలు చేపట్టడం అభినం దించదగిన విషయమని అన్నారు. రాష్ ్టంలో మారుమూల గ్రామం వరకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని గత ప్రభుత్వంలో ఉన్న దళారులు, కమీషన్ల వ్యవస్థ పూర్తిగా రద్దు అయిందని అన్నారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని మరో రాష్ట్రంలో రుజువు అయిందని వ్యక్తం చేశారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రదానిగా చేసి దేశం,రాష్ట్రం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మార్చి16న జాతీయ లోక్ ఆదాలత్

**ఖమ్మం లీగల్, మార్చి4, ప్రభాతవార్త:**

వివిధ కోర్టులలో పెండింగులో ఉన్న కేసులు మరియు ప్రీలిటిగేషన్ కేసుల పరిష్కార నిమిత్తం మార్చి16న జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్ రెండవ శనివారం నిర్వహించాల్సి ఉండగా వరుసుగా వస్తున్న సెలవుల కారణంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్చి16కు వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం ఈసారి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు లోక్ అదాలత్ బెంచెలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలా ఏర్పాటు చేసిన బెంచీలు ఈ నెల1వ తేది నుండి ప్రీ లోక్ అదాలత్ పరిష్కార ప్రక్రియను ప్రారంభించాయని అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 5న న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ వారి మోటరు వామన ప్రమాద నష్టపరిహార కేసులను పరిష్కరించిననున్నట్లు తెలిపారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




# పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీసులో సౌకర్యాలు కల్పించాలి

**-మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీసు నందు పూర్తి సౌకర్యాలు కల్పించాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీఐటీయూ ఆఫీసులో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే అనేక సార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సౌకర్యాలు కల్పించడం లేదని, ఇప్పటి వరకు పనులు కూడా పూర్తి కాలేదన్నారు. యాజమాన్యం మొండిగా కార్మికులను కొత్త సైట్ ఆఫీసుకు తరలించేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యేకంగా రోడ్డు అభివృద్ధి, లైటింగ్ వంటి సౌకర్యాలతోపాటు రక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో టీపీఎంవీ ప్రసాద్, లక్ష్మణ్‌రావు, ఈశ్వర్‌రావు, విల్సన్, రాంమూర్తి, ప్రభాకర్‌రావు, బుచ్చిరెడ్డి, భిక్షపతి, సుమన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ్ గుప్తాకు సేవారత్న అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*



మణుగూరు వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు కడవెండి విశ్వనాథగుప్తా సేవా రత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈ నెల 3న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్‌లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫిరెన్స్‌లో అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, మాజీ ఎంపీ, డాక్టర్ సుగుణకుమారి, కొత్తగూడెం కార్పోరేట్ ఆఫీస్ జీఎం బి.లలిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సైట్ ఆఫీసులో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**-పీకేఓసీ-2 మేనేజర్‌కు ఏఐటీయూసీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీసు నందు పూర్తి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం మైన్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. రహదారి, లైటింగ్ సౌకర్యం ఏర్పాటుతోపాటు డస్ట్ సమస్య పరిష్కరించాలని కోరారు. కొత్త సైట్ ఆఫీసులోని సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల ఈశ్వర్‌రావు, కె.శ్రీనివాసరావు, బి.రవికుమార్, కె.రమణ, జానకీప్రసాద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 3438మంది చిన్నారులకు పోలియో చుక్కలు

*అశ్వాపురం,మార్చి04,ప్రభాతవార్త.*



మండలంలో 3438మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన తెలిపారు. ఆదివారం మండలవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 36కేంద్రాలు 2ట్రాన్సిట్ కేంద్రాలు మరొక మొబైల్ కేంద్రం ద్వారా 3293మంది చిన్నారులకు మరియు సోమవారం ఇంటింటికి తిరిగి 145మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు 5సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియోచుక్కలు వేయించాలని తద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. మంగళవారం కూడా వైద్యబృందాలచే ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయంకు పీవోడబ్ల్యూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*



పినపాక, భద్రాచలం నియోజకవర్గంలోని గోదావరి వరద ముంపు బాధితులకు, ఇళ్లు లేని నిరుపేదలకు సురక్షిత ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ ప్రగతిశీల మహిళ సంఘం(పీవోడబ్ల్యూ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులో ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆదిలక్ష్మి, ఎస్.భూలక్ష్మి, కె.రాధ, ఎస్డీ నాసర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బెస్ట్ ప్రసిడెంట్‌గా గాజుల పూర్ణచందర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*



లయన్స్ క్లబ్ 320ఈ డిస్ట్రిక్ 4 జోన్ల పరిధిలో మణుగూరు లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు ఫస్ట్ బెస్ట్ ప్రసిడెంట్ అవార్డు అందుకున్నారు. ఈ నెల 3న పాములేరులో జరిగిన 320ఈ డిస్ట్రిక్ 4 జోన్ సోషల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఫస్ట్ బెస్ట్ ప్రసిడెంట్ పూర్ణచందర్‌రావుతోపాటు ఫస్ట్ బెస్ట్ సెక్రటరీ మీరా హుస్సేన్, థర్డ్ బెస్ట్ ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావులకు అవార్డులను అందజేశారు. అనంతరం మేమోంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ శివప్రసాద్, లయన్స్ కేవీ ప్రసాద్, జె.దశరథం, పిల్లారిశెట్టి హరిబాబు, కృష్ణమోహన్, సురేందర్, శ్రీనివాస్, వెంకటపుల్లయ్య, జి.రాజయ్య, డాక్టర్ కోటేశ్వరరావు, రమేష్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యం సమిష్టి కృషితో ఒక నెల ముందుగానే సాధించినందుకు ఏరియా కార్మికులకు, ఉద్యోగులకు స్వీటు ప్యాకెట్లు అందజేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఏరియా బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పీకే ఓసీ -2 కొత్త సైట్ ఆఫీసు వద్ద అన్ని వసతులు కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు సోమరాజు, గట్టయ్య యాదవ్, షాబుద్దీన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారులు

*అశ్వాపురం,మార్చి04,ప్రభాతవార్త.*



బూర్గంపాడు మండల తెలంగాణ ఉద్యమకారులు మూల నాగిరెడ్డి విద్యార్థి నాయకుడు రవి సోమవారం టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. సోమవారం మొండికుంటలో జరిగిన టీజేఎస్ పార్టీ కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పగడాల మాట్లాడుతూ టీజేఎస్ పార్టీ విధానాలు నచ్చి తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో పనిచేయడానికి పార్టీలో చేరిన వారిని స్వాగతిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల సాధనకోసం కోదండరామ్ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ఆయన పోరాటానికి తెలంగాణ సమాజం నిరుద్యోగ యువతీయువకులు ఉద్యమ కారులు విద్యార్థులు మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోల్ శాంపిల్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐటీయూసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే కోల్ శాంపిల్స్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణలు అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కోల్ శాంపిల్స్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని వారు కోరారు. తొలుత పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సమావేశంలో దుర్గ్యాల సుధాకర్, రాయల భిక్షం, నాగరాజు, రాంనర్సయ్య, సీతారాములు, సురేందర్, సర్వర్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.



# కమిషన్ల కోసమే అంగన్‌వాడీల్లో సీసీ కెమోరాలు

ఇల్లెందు, ప్రభాతవార్త:
చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతూ బిల్లులు రాకున్నా సొంత డబ్బులతో పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీలలో సీసీ కెమోరాల ఏర్పాటు కమిషన్ల కోసమేనని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో సిసి కెమోరాలు, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్ వాడీ విధులే కాకుండా జనన, మరణ సర్వేలు, గృహ సందర్శనలు, ఒక్క టీచర్‌కు రెండు



మూడు సెంటర్ల నిర్వహణ, మూడు గ్రామాలకు బీఎల్ఓలుగా నియమిస్తూ పనిభారం మోపుతున్నారని తెలిపారు. మీటింగ్‌లను నిర్వహిస్తూ కనీసం సక్రమంగా టీఏడీఏలు సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంగన్‌వాడీ టీచర్లపై ఇప్పుడు సీసీ కెమోరాలు, బయోమెట్రిక్ అంటూ పేర్కొనడం వారిని అవమానించడమేనని విమర్శించారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు 48 సంవత్సరాలు నిండిన వారికి భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారంను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్లేపల్లి మరియ, తాళ్లూరి కృష్ణ, హుస్సేన్, రాజు, ఫాతిమా, రాంబాయి, ఆలేటి సంధ్య, కుమారీ, సుజాత, అరుణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'సఖి' సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ పోలారపు పద్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్, జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించుకునేందుకు సఖి వన్‌స్టాప్ సెంటర్




ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళలు హక్కులకై నిలబడాలని పేర్కొన్నారు. మహిళలు వరకట్న నవేదింపులు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వ్యాపార పరమైన లైంగిక దాడులు, ఆడ పిల్లల అమ్మకం, అక్రమ రవాణా వంటి సమస్యలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కుల, మత, వర్గ, విద్య, ఆర్థికస్థితి, వివాహ, జాతి విభేధములకు అతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వీటికి అతీతంగా వైద్య, పోలీస్, న్యాయ, తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో ఉచిత వాహన సదుపాయం కూడా ఈ సఖిసెంటర్ ద్వారా అందుతాయని అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో మహిళలు హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెం.181కు ఫోన్ చేసి సఖి ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ సునీత, సరిత, బిందు శ్రీ, ఇంద్రాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్ సమక్షంలో ముద్రగ వంశీ జన్మదిన వేడుకలు



ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త4:
ఎమ్మెల్యే కోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుల సమక్షంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగ వంశీ జన్మదిన వేడుకలునుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మట్లాడుతూ,ఆత్మీయుడు,అపద్భాంధవుడు సామాజిక సేవా దృక్పదం కలిగిన వ్యక్తి వంశీ అన్నారు. భవిష్యతులో మరిన్ని పుట్టిన రోజుల జరుపుకోవటంతో పాటు రాజకీయంగ మరితం ఉన్నత శిఖారాలను ఆధిరోహించేలాఅ భగవంతుడు అయనకు ఆయుఆరోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఇదిఇలా ఉండగ వంశీని అభిమానులు గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎప్ నాయకులు రమేష్,దాసరి గోపాలకృష్ణ,శ్రీవేద్ నవీన్ నాగరాజు, కొండల్, రాకేష్,ప్రనయ్,వినీత్,చింటూ,లిఖిల్,సన్నీ,సోను రాజు పాల్గొన్నారు.

## ఇంటింటికి చుక్కల మందు పంపిణి

ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త4:




ప్రభుత్వ డిగ్రీ కళశాల అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ బృందం పట్టణంలోని 24 వార్డులో పల్స్ పోలియో సోమవారం ఇంటింటి కార్యక్రమం చేపట్టారు.అదివారం నిర్వహించిన కార్యక్రమానికి కొసాగింపుగా ఇంకా ఎమరైన పోలియో చుక్కలు తీసుకోనివారఉ ఉంటే వారికి అందించేందుకు ఈ ఇంటింటి కార్యాక్రం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.స్థానికంగా ఉన్న యువత సైతం సామాజిక భాధ్యతగ పిల్లలకు పోలియో చూక్కలు వేయించుకోవాలని ప్రచారం చేశారు.ఇదిఇలా ఉండగ 2వ వార్డులో కౌన్సిలర్ కటకం పద్మావతి వారి వార్డులో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,సుభాష్‌నగర్ కార్యదర్శి రజినీకాంత్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల గోడ పత్రికల ఆవిష్కరణ



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:
బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ పార్లమెంట్ ఎన్నికల గోడ పత్రికలను పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి బానోత్ రవిందర్ నాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి గెలుపుకై బహుజనులు విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎన్నికల గుర్తైన ఏనుగు గుర్తుపై ఓటు వేసేలా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెల్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ చైతన్యం తీసుకురావాలని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిని గెలిపించి బెహింజి మాయావతికి బహుమతిగా అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, రాయల శ్రీను, గార్ల మండల అధ్యక్షుడు మాలోత్ సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షుడు ఎరుకల శ్రీను, ప్రధాన కార్యదర్శి బానోత్ దీప్లా, సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో మహిళలకు ఆటలపోటీలు

ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త4:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పూరస్క రించుకోని సోమవారం సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో సిం గరేణిలో పనిచేస్తున్న కార్మిక కుటుం బాలోని మహిళల కు, మహిళా కార్మికులకుసేవా సమితి అధ్యక్షురాలు మిన్ని ఆనంద్ ఆదేశాల మేరకు క్రీడాపోటీలను నిర్వహించినట్లు సీనియర్ పర్సనల్ మేనేజర్ సాయిస్వరూప్ తెలిపారు.ఈ సందర్భంగ సోమవారం క్రీడాపోటీలను ఉద్దేశించి అయన మట్లాడారు.ఈ పోటీల్లో కార్మికుల కుటుంబ సభ్యులుపాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఇందులో గెలుపొందిన వారికి మహిళా దినోత్సవంలో బహుమతులు అందించన్నుట్లు తెలిపారు.




## కార్మికుల సమస్యల పరిష్కారమే గుర్తింపు సంఘం ఎజెండా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
సింగరేణి కార్మికుల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ముందుకు సాగుతుందని ఏరియా బ్రాంచి కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారామ్ అన్నారు. సోమవారం స్థానిక జేకే ఓసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు నేరుగా కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తెలిపిన సమస్యలైన క్యాంటీన్‌లో నాణ్యమైన అల్పాహారం అందించాలని, మంచినీటి నల్లాలను పెంచాలని, అందరికీ సమానంగా ఫ్లేడేలు వర్తింప చేయాలని తెలిపారు. అదే విధంగా ఆపరేటర్లు నడిపే వాహనాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, అర్హులైన వారికి అలీకేషన్ చేయించాలని, అనర్హులైన వారికి వాహనాలను ఇవ్వకూడదని తెలిపారు. కార్మికులు తెలిపిన సమస్యలను నాయకులు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. సమస్యలపై మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీజవాచారి, ప్రతాప్‌కుమార్, పైడిరాజు, ప్రసాద్‌రెడ్డి, గాలీబ్ సాహెబ్, చంద్రశేఖర్, తురాయి, సతీష్‌కుమార్, ఆర్.లక్ష్మణ్‌రావు, రావూజజీ, ఆంజనేయులు, ప్రభుదయాల్, ఓరెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో శారీరక అంగవైక్యం దూరం




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
చిన్న పిల్లలకు భవిష్యత్తులో శారీరక అంగవైకల్యం రాకుండా ఉండేందుకే 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ టి.రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని సుభాష్ నగర్ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆశావర్కర్లు, ఆరోగ్య సేవ కార్యకర్తలు వెల్లి ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలను వేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. పిల్లలు శారీరకంగా ధృడంగా ఉన్నప్పటికీ వారి భవిష్యత్తులో ఎటువంటి అంగవైకల్యం రాకుండా ముందస్తు జాగ్రత్తలో బాగంగా పల్స్‌పోలియో చుక్కలను వేయించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పోలియో వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు పోలియో చుక్కలపై చైతన్యం తీసుకు వచ్చే భాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపై ఉందని తెలిపారు. పోలియో చుక్కలు వేయించని వారెవరైనా ఉంటే వెంటనే వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్ట పగలు నడి రోడ్డుపై రూ. 40వేలు చోరీ

దమ్మపేట ఏజెన్సీ,మార్చి 4, ప్రభాతవార్త: దమ్మపేట మండల కేంద్రంలో ఓ రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి వద్ద నుండి బైక్ పై వచ్చిన దుండగులు రూ. 40 వేలు చోరీ చేసిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుడు ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగి నృసింహాద్రి అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం .... సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో దమ్మపేట ఎస్‌బిఐ బ్యాంకు నుండి రూ. 40 వేలు విత్ డ్రా చేసుకొని తన సైకిల్‌పై బ్యాగు పెట్టుకొని ఇంటి సమీపంలోకి వచ్చారు. ఈ లోగా ఓ ద్విచక్రవాహనం పై ఓ వ్యక్తి వచ్చి నా కాలుకు గాయమైందని, బండి పడిపోకుండా సాయం చేయాలని కోరాడు. బాధితుడు వెంటనే మానవతా దృక్పథంతో తన వద్ద నగదుతో ఉన్న బ్యాగ్‌ను తన సైకిల్‌కు వెనుక ఉన్న స్టాండ్ పెట్టి బైక్ పై ఉన్న వ్యక్తిని పడిపోకుండా పట్టుకున్నాడు. అదే అదునుగా భావించిన మరో వ్యక్తి సైకిల్‌పై ఉన్న నగదు బ్యాగ్ ను తీసుకొని కొద్ది దూరం వెళ్లి నిలిచున్నాడు. బైక్ పై ఉన్న వ్యక్తి తాను హాస్పిటల్‌కు వెళతానని చెప్పి బ్యాగ్ దొంగిలించిన వ్యక్తిని బైక్‌పై ఎక్కించుకొని బాధితుడు గమనించేలోగానే దుండగులు అక్కడి నుండి ఉడాయించారు. ఈ విషయమై దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో బాధితుడు అంజయ్య ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

## పెరిగిన ఆయిల్‌ఫామ్ ధరపై రైతులు హర్షం



దమ్మపేట ఏజెన్సీ,మార్చి 4, ప్రభాతవార్త: ఆయిల్‌ఫామ్ ధర స్వల్పంగా పెరిగినందుకు ఫామాయిల్‌సాగు రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఫామాయిల్ ధర తగ్గడంతో రైతులు ఆందోళన చెందారు. గత ప్రభుత్వానికి , ప్రస్తుత ప్రభుత్వానికి పామాయిల్ రైతులు ఫామాయిల్ ధరలు పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఫామాయిల్ ధరపై వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టి పలు సూచనలు చేయడంతో అధికారులు సమీక్షలు జరిపి ఫామాయిల్ ధరలు పెరుగుదలకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయిల్‌ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు ఆళ్లపాటి రామచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కేవీ. సత్యనారాయణ, ఎర్రా వసంతం, రాధయ్య, కక్కిరాల రమేష్, ఉపేంద్ర తదితర పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి వేడుకలు



కామేపల్లి, ప్రభాతవార్త: దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగింజల నర్సింహారెడ్డి సారథ్యంలో దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 8వ,వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ....రాష్ట్రంలోనే రాంరెడ్డి మార్క్ కనబడుతుందని, పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు.ఎన్ని పార్టీలు ప్రలోభాలకు గురి చేసిన పార్టీని వీడలేదన్నారు.ఆయన చూపిన దారిలోనే కార్యకర్తలు నడవాలన్నారు.తమ గెలుపులో కూడా రాంరెడ్డి కుటుంబం కృషి ఉందన్నారు.అభివృద్ధే లక్ష్యంగా పని చేశారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మద్దినేని రమేష్‌బాబు, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జి.గబ్రునాయక్, నాయకులు బానోతు సుజాత, .అనురాధ, తమ్మలపల్లి వీరయ్య, సీహెచ్ బ్రహ్మయ్య, ఇట్టా శ్రీనివాస్, తోటకూరి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య, మాలోత్ బావ్‌సింగ్, ఆలోత్ శివ, నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొని నివాళ్లు అర్పించి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు.

## సాహితి సదస్సుకు ప్రభాకరాచార్యులకు ఆహ్వానం



అశ్వారావుపేట టౌన్, మార్చి 4 ప్రభాతవార్త: కాకినాడ దంటు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత తెలుగు సాహితి సదస్సులో ప్రసంగించేందుకు అశ్వారావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ సాహితి వేత్త, సినారె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులకు ఆహ్వానం అందింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు మార్చి 9,10 తేదీల్లో నిర్వహిస్తున్న సదస్సుల్లో 10వ తేదీన జరిగే 14వ వేదికపై కాళికాంబ సప్తశతి- ప్రకృతి తత్వం అనే అంశంపై ప్రసంగించి పత్ర సమర్పణ చేయనున్నారు. అతిరధ మహారధులు పాల్గొనే ఈ సదస్సులో తనకు అవకాశం రావడం పట్ల ఎంపిక కమిటీకి, నిర్వాహకులకు ప్రభాకరాచార్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అనాధాశ్రమంలో వివాహ వార్షికోత్సవం



అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనం అనాధాశ్రమంలో పట్టణానికి చెందిన చందు దంపతులు వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. వారి యొక్క 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు.

## రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన డివిజనల్ అధికారి



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి డి మధు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే తీరును పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. కాగా స్థానిక తహశీల్దార్ కృష్ణప్రసాద్ డివిజనల్ అధికారిని శాలువాతో సత్కరించి మొక్కను జ్ఞాపికగా అందజేశారు.

## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన జారె



అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త: స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను హైదరాబాద్ కార్యాలయంలో సోమవారం అందజేశారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు పలువురికి చెందిన 85 సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను, వాటికి సంబంధించిన మెడికల్ బిల్లులను సెక్రటేరియేట్‌కు వెళ్లి సంబంధిత అధికారులకు అందజేశారు.




## పలు శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



దమ్మపేట రూరల్,మార్చి 4 ప్రభాతవార్త : మండలంలోని నాచారం గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ ,సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మెరుపు పర్యటన చేశారు. నాచారం గ్రామంలో పలు శుభకార్యాలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. సీడ్ ఆర్గనైజర్ కుమారుడి వివాహ వేడుకలకు హాజరుకాలేక పోవడంతో ప్రత్యేకంగా సోమవారం వచ్చి నూతన దంపతులకు పట్టు వస్త్రాలను అందించారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజులపాటి కృష్ణయ్య అకాల మృతికి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ వారి దశదిన కార్యక్రమాలకు హాజరయ్యారు.కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఎంపిపి సోయం ప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు ఎరగొర్ల రాధాకృష్ణ, చీకటి శ్రీనివాసరావు, ఎంపిటిసి గూడపాటి వెంకట్రావు, మాజీ సర్పంచ్ వెంకాయమ్మ,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండలంలో సోమవారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని నాచారం గ్రామానికి చెందిన రాజులపాటి కృష్ణయ్య ఇటీవల మరణించగా సోమవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొని కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కంగారు పడకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి



అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త: 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల నేపథ్యంలో కంగారు పడకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలికల గురుకుల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, పరీక్షలు ఎలా వ్రాయాలి, అనే దానిపై తెలియజేశారు. పరీక్షా హాల్‌కు పరీక్ష సమయం కన్నా ముందే వెళ్లడానికి ప్రయత్నించాలని ఎటువంటి ఇతర ఆలోచనలు పెట్టుకోకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి పూర్ణచంద్, హెచ్ఎం స్వప్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా సీసీ రహదారి నిర్మాణ పనులు

**నాణ్యతకు తిలోదకాలు...! పర్యవేక్షణ కరువు...**

**పంచాయితీ వాటర్ ట్యాంక్ వినియోగం**

*కారేపలి, మార్చి 4, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీలలో ఎక్కువ సంవత్సరాలు మన్నిక ఉండే విధంగా సీసీ రహదారి పనులకు ప్రభుత్వాలు రూ. లక్షలు





మంజూరు చేసి నాణ్యతగా ఉండాలని ఆదేశిస్తే దానికి భిన్నంగా నిర్మాణపు పనులు చేపట్టి కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో వేసిన రహదారి ఎన్ని రోజులు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రహదారి నిర్మాణాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్‌లు ఇష్టారాజ్యంగా మారింది. కాంట్రాక్టర్ సంబందిత కాంట్రాక్టర్ ఇష్టారీతిగా వ్యవహరించడంతో మండల పరిధిలోని గుప్పెళ్ళగూడెం ఎస్సీ కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రహదారి వేసిన కొద్ది రోజులకే అధ్వానంగా మారింది. ఇదే రీతిలో మండంలోని మరొక రహదారి ప్రత్యక్షం కావడానికి కాంట్రాక్టర్ తన పని తాను చేసుకోబోతున్నాడు. దీనికి సంబంధించి వివరాలు ఉన్నాయి. ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం దుబ్బతండ గ్రామంలో సీసీ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే వినియోగించే మెటీరియల్ ఇసుక క్వాలిటీ లేదు. వాగులలో లభించే ఇసుక లాగా కనపడుతుంది. దీనికి తోడు మెటీరియల్ మిక్సింగ్‌లో సిమెంట్ తక్కువ మోతాదులో వినియోగిస్తున్నారు. ఇకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిక్సర్‌లో 10సిమెంట్ బస్తాలు 7కంకర, 3 ఇసుక వేయాల్సి ఉండగా, అలాంటిది ఏమి పట్టించుకోకపోవడంతో పాటు ఇష్టం వచ్చిన రీతిలో 6బస్తాలు సిమెంట్‌కు అధిక మొత్తంలో ఇసుక, కంకర కలిపి రహదారి నిర్మాణం చేస్తున్నారు. కాగా గ్రామ పంచాయితీ వాటర్ ట్యాంకర్‌ను సంబందిత కాంట్రాక్టర్ ట్యాంకర్‌ను సంబందిత కాంట్రాక్టర్ నిర్మాణపు పనులలో వినియోగిస్తున్నారు. ఈ విషయం ఫోన్ ద్వారా కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగితే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పంచాయితీ వాటర్ ట్యాంక్‌ను వినియోగిస్తున్నామని తెలపడం గమనార్హం. అదే విధంగా నిర్మాణ పనుల వద్ద సరైన పర్యవేక్షణ లేదనేది స్పష్టంగా అర్థం అవుతుంది. రహదారి నిర్మాణ పనులలో నాణ్యతగా ఉండే విధంగా



అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. పంచాయితీ వాటర్ ట్యాంకర్ వినియోగంపై ప్రత్యేక అధికారిని వివరణ కోరగా కాంట్రాక్టు పనులకు వినియోగించకూడదని తెలిపారు. పనుల నాణ్యత విషయమై పంచాయితీరాజ్ ఏఈ వాసును వివరణ అడగ్గా నాణ్యతలేని ఇసుక అక్కడ ఉన్న మాట వాస్తవమేనని అది వినియోగించరాదని భద్రాచలం ఇసుక వాడాలని తెలిపినట్టు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా కాంక్రీట్ పనులు పూర్తి చేయకపోతే బిల్లులు నిలిపివేస్తామని తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయిన నాయకుడు వెంకట్‌రెడ్డి

*కారేపల్లి, మార్చి 4, ప్రభాతవార్త :*

రాంరెడ్డి వెంకట్‌రెడ్డి చరిత్ర గుర్తుంచుకోదగిన నాయకుడని కమలాపురం కాంగ్రెస్ నాయకులు సోమవారం పేర్కొన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట్‌రెడ్డి 8వ వర్ధంతిని కారేపల్లి మండల పరిధిలోని కమలాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గమిడి నర్సింహారావు ఆధ్వర్యంలో నాయకులు రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారన్నారు. నమ్ముకున్న కార్యకర్తను తన భుజాలపై మోసే విధంగా



రాంరెడ్డి నాయకత్వం ఉండేదన్నారు. అభివృద్దిని సంక్షేమాన్ని ఆ సమయంలోనే పరుగులు పెట్టించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా పనిచేశారన్నారు. నేడు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా ఉందంటే రాంరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో ఏర్పడిన బలమైన పునాదులే కారణమన్నారు. 8సంవత్సరాలు గడిచినా రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు వెంకట్‌రెడ్డి పాలనను, ప్రజలపై చూపించిన అభిమానం, ఆప్యాయతలను, నమ్ముకున్న కార్యకర్త కోసం ఎంత వరకైనా వెళ్ళే పోరాట పిటమను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నాయకులు రేపాల సతీష్, వడ్డే సంపత్, వడ్డే ఉదయ్‌కుమార్, వడ్డే కిషోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డే అనంతరామయ్య, వడ్డే సీతారామయ్య, వడ్డే రంగారావు, తేజావత్ బాబురావు, గుగులోతు శ్రీనునాయక్, సట్టు వీరభద్రం, వాంకుడోత్ గోపాల్‌నాయక్, గుగులోతు రాజేందర్, ఆవుల శేఖర్, ఆవుల వెంకటేశ్వర్లు, తాతా సైతయ్య, కోలేటి రాంప్రసాద్, కోదుమూరి చంద్రశేఖర్, కోదుమూరి కృష్ణమాదారి, తెలుగుదేశం పార్టీ నాయకులు దూదిపాళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి...

**విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దు....**

**ర్రాష గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జీఎం**

*కారేపల్లి, మార్చి 4, ప్రభాతవార్త :*

ఉత్తమ ఫలితాల సాదనకై ఉపాధ్యాయుల కృషి చేయాలని పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనలకు గురి కావద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ట్రైకార్ జనరల్ మేనేజర్



కె శంకరరావు, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీలు సోమవారం పేర్కొన్నారు. సింగరేణి మండల ఉసిరికాయలవల్లి ఆశ్రమ పాఠశాలకు ఆకస్మిక సందర్శన చేశారు. తరగతి గదులలో విద్యార్థుల సామార్థ్యాన్ని



పరిశీలించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనకు గురికావద్దని సూచించారు. ఆత్మ విశ్వాసంతో చక్కగా పరీక్షలు రాసి 10జీపీఏ సాధించాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. గురించి విద్యార్థులకు పరీక్ష సమయంలో కావాల్సిన స్టేషనరీ సామాగ్రి 10విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు పర్యవేక్షణ తీరు నిర్వహిస్తున్న విధానం పట్ల ప్రధానోపాద్యాయులు నామానాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎటీడీవో జహిరుద్దీన్, ఏసీఎండి డి నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా నాయక్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ధరణి దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్



*కారేపల్లి,మార్చి 4, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి రెవిన్యూ పంచాయితీ తొడిదలగూడెంలో ధరణిలో పెండింగ్ ఉన్న ధరఖాస్తులను స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆర్ఐ జార్జ్ ఆధ్వర్యంలో సోమవారం నేరుగా రైతులతో కలిసి సమస్యలు పరిష్కరించారు. ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నెల 1 నుంచి 9వరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా తొడిదలగూడెంలో ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన భూ సమస్యలు, ఖాతా, సర్వే నెంబర్లు, మిస్సింగ్, తప్పులు, పట్టాదారు పేర్లు, ఫోటోల్లో తప్పులు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, పట్టా, అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములుగా నమోదు వంటి తప్పులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, పంచాయితీ కార్యదర్శి బానోత్ ఉమ, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ అధ్యక్షుడిగా తురక నారాయణ



*కారేపల్లి, మార్చి 4, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లిలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా తురక నారాయణ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గ్రామంలోని ప్రజల సమక్షంలో ఆలయంలో నిర్వహించి, నూతన ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు తురక నారాయణ, ఉపాద్యక్షుడు తురక రాంబాబు, కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, కోశాధికారి పెర్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తురక కోటేశ్వరరావులతో పాటు 20మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తమను ఆలయ కమిటీగా నియమించిన గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ... ఆలయాభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రజలందరి సమన్వయంతో తన వంతు కృషి చేస్తానన్నారు.

## 6గ్యారంటీ హామీలు అమలు చేస్తాం...

*కారేపల్లి,మార్చి 4, ప్రభాతవార్త :*

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ హామీలను రాష్ట్ర ప్రభ/త్వం అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కొత్త చరిత్ర సృష్టించిందని మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోతు శ్రీనునాయక్ సోమవారం పేర్కొన్నారు. టీఆర్ఎస్ పాలనలో అవినీతిమయం ఎక్కువైపోయిందని అన్ని వర్గాలు అసంతృప్తి చెందడంతోనే గత ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని, ఆ దిశగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ప్రజలపై ఉన్న చిత్తశుద్దిని తెలియజేస్తుందన్నారు. 200ల యూనిట్ల వరకు కరెంట్ బిల్లు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని, నేడు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఈ పథకంతో పేద కుటుంబాలు లబ్ది పొందుతున్నాయన్నారు. త్వరలో ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందజేయ డానికి ప్రణాళికలు సిద్దం చేస్తుందన్నారు. అవినీతి లేని సంక్షేమ అభివృద్ది రాష్ట్రంగా రాబోయే కాలంలో రాష్ట్రంలో ఏర్పడనుందని అన్నారు.

## శ్రీశ్రీ కాశ్మీర శివాలయ పుణ్యక్షేత్రం
# నూతన కమిటి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

*కల్లూరు, మార్చి 04, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజర్ రోడ్డులో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ కాశ్మీర పుణ్యక్షేత్ర శివాలయం (కల్లూరు అప్పయ్యస్వామి శివాలయం) ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, పాలకమండలి సభ్యులు పెద్దబోయిన శివకృష్ణ, అబ్బూరి యుగంధర్, బుర్రి లక్ష్మయ్య, తిరుమలగిరి లక్ష్మయ్య, యనుముల రాములు, ముగర నాగమణి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా దేవాలయ డైరెక్టర్ రెంటల సమంత, ఆలయ లక్ష్మణరావు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, సాయిని రామారావు, కాకిత రామారావు (వార్త విలేఖరి), చౌదరి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె. ఉస్మాన్, ఆళ్ళకుంట నరసింహారావు, దామాల





కార్యనిరావ్రహక అధికారి ఎస్‌విడి. ప్రసాద్, గ్రామ పెద్దలు పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, జాబిశెట్టి శ్రీనివాసరావు, పెద్దబోయిన నారాయణరావు, పెద్ద భోజనం వెంకటేశ్వరరావు, రంగు లక్ష్మణరావు, జక్కు కృష్ణయ్య, మాడిశెట్టి శ్రీనివాసరావు, బోబోలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, చెన్నూరు కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, హనుమతండ సర్పంచ్ మోహన్‌నాయక్, రాళ్ళ బంజర సర్పంచ్ ప్రసాద్, దారా రంగ, దూపాటి నరసింహారావు, నోటి కృష్ణారెడ్డి, బైర్ల కాంతారావు, బొప్పన శ్రీనాథ్, సురేష్‌బాబు, తోట సుబ్బారావు, కాంగ్రెస్ సాంబ, శివాలయం భక్త బృందం పాల్గొని సభ్యులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయికి శివాలయం సాక్షిగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాకేష్‌కు సన్మానం



*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన యూనివర్శల్ పూర్వ విద్యార్థి కె. రాకేష్‌ను పాఠశాల యాజమాన్యం సోమవారం శాలువా కప్పి సన్మానించారు. కరాటే మాస్టర్ జి. శ్రీకాంత్ శిక్షణలో కరాటే నేర్చుకుని సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన రాకేష్‌ను ఉద్దేశించి కరస్పాండెంట్ ప్రసన్నన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో కూడా ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా రాకేష్‌ను పాఠశాల డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంఛార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## కరాటే ఛాంపియన్‌లో ప్రతిభ కనబరిచిన బాలభారతి విద్యార్థులు

*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*



హైద్రాబాద్ టిఎస్ఎస్‌పి ఫస్ట్ బెటాలియన్‌లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2024లో బాల భారతి విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్–14 విభాగంలో కె. వేదార్యన్ శ్రీరంగా (1వ తరగతి), కె. సిద్ధార్థ (4వ తరగతి), సీహెచ్. ఉదయ్ చరిత (6వ తరగతి), జి. సాయి విఘ్నేష్ (8వ తరగతి)లు గోల్డ్ మెడల్స్ సాధించారు. కుమ్‌తి అండర్–14 విభాగంలో ఎం. మను, డి. ధనుష్, కె. హితేష్ శ్రీరంగా, ఎస్. అక్షిత, కె. సిద్ధార్ధలు బ్రోంజ్ మెడల్స్ సాధించారు. కాటాస్ అండర్–14 విభాగంలో ఐదుగురు సిల్వర్ మెడల్, నలుగురు బ్రోంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలను కెఎస్ఎం. విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇంఛార్జి లగడపాటి మాధవి, కరాటే కోచ్ యం. బాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజాపాలనా ఆన్‌లైన్ ప్రక్రియ కార్యాలయం ప్రారంభం



*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన రెండో దశ దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనా ఆన్‌లైన్ ప్రక్రియ కార్యాలయాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిడిఓ యం. చంద్రమౌళి ప్రారంభించారు. జనవరి నెలలో ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజాపాలనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో నాలుగు కార్యక్రమాలను మంజూరు చేసిన నేపథ్యంలో అప్పట్లో అవగాహన లేక కొందరు దరఖాస్తులు చేసుకోకపోవడంతో మలిదశ కార్యక్రమంలో నేరుగా మండల పరిషత్ కార్యాలయంలోనే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను సోమవారం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గృహజ్యోతి, గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేయాలని అనంతరం సంబంధిత అధికారుల నుండి రశీదు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సూపరెండెంట్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్య సేవలు మరువలేనివి...

*కామేపల్లి, మార్చి 4 ప్రబాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల చంద్రయ్య సేవలు మరువలేనివని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం చంద్రయ్య సంతాప సభకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... చంద్రయ్య జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే ఉన్నారని, ప్రాణాన్ని ఫణంగా పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.ఆయన లేనిలోటు పూడ్చలేనిదన్నారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

# సత్తుపల్లి వార్త



## హనుమతండ గ్రామ సమస్యలు పరిష్కరించండి



*కల్లూరు, మార్చి 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని హనుమతండా గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీతండా, గనియా తండా, హనుమతండాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి గ్రామపంచాయితీ పరిధిలోగల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్, దశరధ నాయక్, బానోతు నందానాయక్, బానోతు లాల్‌సింగ్, బానోతు లకమా, బానోతు వంశీ, దారావత్ వీరన్న, బానోతు హేమ్లా, బానోతు బంతి, కృష్ణ రామారావు, బాలకృష్ణ, ధరావతు రాజా, ధరావతు లచ్చిరాం, కమియా, భూక్యా టాక్య, గోపి, భూక్య సేవియా, రాముడు, లెనిన్, శంకర్, శ్రీను, హరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయాన్ని పరిశీలించిన ఎస్సై



*కల్లూరు, మార్చి 04, ప్రభాతవార్త*

ఈ నెల 8వ తేదీన జరిగే మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర కాశ్మీర మహా శివాలయ క్షేత్రాన్ని సోమవారం కల్లూరు ఎస్సై షాకీర్ పరిశీలించారు. తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలక్ట్రానిక్ యంత్రాలపై ఎక్కేటప్పుడు గాని, దిగేటప్పుడు గాని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా గత సంవత్సరం సుమారు 80 వేల మంది దర్శనం చేసుకున్నారని, ఈ సంవత్సరం 7, 8, 9 తేదీల్లో సుమారు లక్ష మందికిపైగా వచ్చే అవకాశం ఉన్నందున గట్టి చర్యలు తీసుకోవాలని ఏన్కూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా, పక్క రాష్ట్రం ఆంధ్రా నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుంటారని, ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, పెద్ద భోజనం శివకృష్ణ, పెద్దబోయిన సాయి, ఆలయ నిర్వాహకులు ఎస్వీడి ప్రసాద్, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హాయాంలో అభివృద్ధిని చేసి చూపిస్తాం...

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ హాయాంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలం ఊట్కూరు, కామేపల్లి, మద్దులపల్లి, జాస్తిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం కంటే ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు.తనను గెలిపించిన ప్రజల కోసం ఎన్ని నిధులైన తీసుకొస్తానని, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు.అనంతరం ఎమ్మెల్యే కనకయ్యను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏవో బి.తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, ఎంపీటీసీ జి.గబ్రునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, రెడబోతు గోపిరెడ్డి, ఎస్.దామోదర్‌రెడ్డి, ఇమ్మడి రామనాధం తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*ఖమ్మం రూరల్, మార్చి04, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి బెల్లం ఉమ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖలు చేపట్టిన ప్రగతి నివేదికపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ రక్షిత నీటిపారుదల శాఖ గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ మంచినీటి ఎద్దడి నివారణకు ఖమ్మం రూరలన మండలం గూడూరుపాడు పంచాయతీ, పిట్లలవారి గూడెంలో రూ.2.50 లక్షలత, మంగళిగూడెం పంచాయతీ కొత్తూరులో రూ. 2 లక్షలు, గుదిమళ్ల పంచాయతీ గుదిమళ్లలో 2.50 లక్షలు, ముత్తగూడెం పంచాయతీ ముత్తుగూడెంలో 2.50 లక్షలు, చిన్న వెంకటగిరి పంచాయతీ జంగాల కాలనీలో 2 లక్షలు, ఎంవి.పాలెం పంచాయతీ ఎం.విపాలెంలో 2 లక్షలు, మొత్తం 15.50 లక్షలు మంజూరీ చేసినట్టు తెలిపారు. పంచాయతీ అధికారి మాట్లాడుతూ వేసవి కాలం మంచినీటి ఎద్దడి దృష్ట్యా గ్రామాల్లో కార్య ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. చేతిపంపుల మరమ్మతుల పునరుద్దరణలో భాగంగా మండల






పరిధిలోని అన్ని గామాల్లో 260 చేతి పంపులకు గాను 65వ పని చేయని చేతి పంపుల పునర్దురణగాను అంచనా విలువ రూ. 9,75,000లు మండలంలోని 294 కుళ్ళాయిలకు గాను పని చేయని 117 నీటి కుళాయిల మరమ్మతుల పునరుద్దరణకు గాను అంచనా విలుల రూ. 23, 40,000లు అంతర్గత నీటి సరఫరా పైపులైన్ మరమ్మతులకు రూ. 1, 15, 03, 000లు అంచనా విలువతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ వ్యయం సంబంధిత గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఆ ఖర్చు నిర్వహణలో భాగంగా అన్ని పంచాయతీల్లో గృహ యాజమానులు మరియు వ్యాపార సంస్థలు అయిన గ్రానైట్ సంస్థలు మొదలగు యాజమాన్యం వారు బకాయి పన్నులు చెల్లించే విధంగా సంబంధిత ప్రజాప్రతినిధులు అందరూ సహకరించాలని ఎంపిపి దృష్టి కి తీసుకెళ్లారు. ఎంపిపి బెల్లం ఉమ మాట్లాడుతూ పంచాయతీల్లో నిధుల కొరత దృష్ట్యా ఈ ఖరునచ భారం మూడు, నాలుగు పెద్ద గ్రామ పంచాయతీలు మినహా మిగతా గ్రామ పంచాయతీలు భరించే వీలు లేనందున పంచాయతీల్లో గృహ యాజమానుల పన్ను, వ్యాపార సంస్థలైన గ్రానైట్ వ్యాపారుల తదితరుల నుండి బకాయి పన్నులు చెల్లించే విధంగా గౌరవ సభ్యులు ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులకు సహకరించి ఈ వేసవి కాలం నీటి ఎద్దడి నుంచి ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, ఎంపిడిఓ, పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.




# రాంరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి సముచిత స్థానం కల్పించాలి



*ఖమ్మం రూరల్, మార్చి04, ప్రభాతవార్త*

తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం చేసిన రాంరెడ్డి వెంకట రెడ్డి కుటుంబానికి ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కోరారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో రాంరెడ్డి వెంకటరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రభుత్వ యుపిఎస్ స్కూల్‌లో విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాంరెడ్డి వెంకటరెడ్డితో పాటే కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు సైతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూనే ఉన్నారన్నారు. పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగానే మృతి చెందిన తర్వాత కూడా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో వారసులు రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి కాంగ్రెస్ జెండా చేతపట్టి పని చేసినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానం కల్పించడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బోడా వెంకన్న, యువజన నాయకులు కందుకూరి వెంకట నారాయణ, కాంగ్రెస్ నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బానోతు కిరణ్, బానోతు హరినాథ్, మధు, మాచర్ల సంజయ్, మాచర్ల చిన్న ఉపేందర్, శ్రీను, నాగరాజు, నాగయ్యి, భూక్యా గంగాధర్, భూక్యా నితిన్, పి.కృష్ణ, బైరు ఉపేందర్, సంఘని వెంకటేష్, బొర్ర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీరు విడుదల:కోరం

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త :*

వేసవిలో కూడా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఊట్కూర్ స్టేజీ నుంచి ఊట్కూరు గ్రామం వరకు రూ.20.67లక్షలతో 2కిలో మీటరున్నర మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణం పూర్తి చేయడంతో గ్రామానికి నీటిని సోమవారం లాంఛనంగా విడుదల చేశారు జిల్లా నాయకులు ఏపూరి మహేంద్రకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊట్కూరులో మంచినీటి సమస్య తీరిందన్నారు.బీఆర్ఎస్ మాటల గారడీతో ప్రజలను మోసం చేసిందని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.రాబోయే కాలంలో కూడా ఏ గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు.అనంతరం ఎన్ఆర్ఈజీఎస్



నిధులతో ఊట్కూర్‌లో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కూడా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు అభినందించి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి.తారాదేవి, మిషన్ భగీరథ డీఈ బాలాజీ, ఏఈఈ ఎం.చిరంజీవి, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, మాజీ సర్పంచ్ కె.సులోచన, మాజీ ఉప సర్పంచ్ ఏపూరి లతాదేవి, డీసీసీబీ



డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, ఎస్కె ఫత్తే అహ్మద్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, రాయల లక్ష్మయ్య, యలమద్ది నర్సింహారావు, కాంట్రాక్టర్ యల్లమద్ది రమేష్, పోట్ల శ్రీకాంత్, ఏపూరి ఉపేదర్, పంచాయతీ కార్యదర్శి రవి, పీఆర్ ఏఈ వాసు, కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి,మిషన్‌భగీరథ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయండి

*ఖమ్మం రూరల్, మార్చి04, ప్రభాతవార్త*



ఈనెల 1 నుంచి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలని కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ధేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, డిటిలతో కూడిన బృందం ఆర్జీదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం రూరల్ తహసీల్దార్ పి.రాంప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుంది....

**6గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం...**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఎన్నికలు ముందు ఇచ్చిన 6గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో గృహజ్యోతి పథకంను సోమవారంప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6గ్యారంటీల అమలు పైనే దృష్టి పెట్టిందన్నారు.ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.గతంలో దివంగత సీఎం వైఎస్



రాజశేఖర్‌రెడ్డి ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించారని, ఇప్పుడు కాంగ్రెస్ హాయాంలో సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తున్నారన్నారు.ప్రజలకు ఎవ్వరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏడి ఆనంద్‌కుమార్, ఏఈఈ ఎన్.శ్రీనివాసులు, ఎంపీటీసీ నల్లమోతు



లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, దమ్మాలపాటి సత్యనారాయణ, పుచ్చకాయల వీరభద్రం, మద్దిన్ని నర్సింహారావు, నల్లమోతు వెంకటనర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మాజీ సర్పంచ్ లకావత్ సునీత, పి.అప్పారావు తధితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లు ఆక్రమణ

*ఖమ్మం రూరల్, మార్చి04, ప్రభాతవార్త*



కూసుమంచి మండలం దుబ్బతండాలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి అయినా నేటికి లబ్దిదారులకు కేటాయించలేదు. దీంతో తండా వాసులు సోమవారం ఆక్రమించారు. తహసీల్దార్ సురేష్ అక్కడికి చేరుకుని అక్రమంగా ఆక్రమించడం చట్ట విరుద్ధమని, మరో మూడు రోజుల్లో గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేస్తామని వారికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

# మోడీకి హ్యాట్రిక్ అవకాశం లభించదు




**ఇండియా కూటమికి పెరుగుతున్న ఆదరణ**

**కమ్యూనిజమే నిజమైన ప్రత్యామ్నాయం**

**అధికారం ఉన్నా,లేకున్నా నిలబడిన మీరే కమ్యూనిస్టు యోధులు**

**ఖమ్మం సహా, ఐదింటిలో ఏదో ఒకస్థానం నుంచి పోటి**

**సిపిఐ పార్లమెంటరీ సదస్సులో కూనంనేని**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మోడీ మూడోసారి ప్రధాని అయ్యే అవకాశం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేసిన నరేంద్రమోడీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాడుతున్న ఇండియా కూటమిపట్ల ప్రజల్లో మంచి ఆధరణ లభిస్తుందని ఇండియా కూటమి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాముడు, మతంవేరని, పాలనపై ప్రజల అభిప్రాయం వేరని ఆయన స్పష్టం చేశారు. రామ భక్తులందరూ బీజేపి కార్యకర్తలుకాదన్న విషయాన్ని బిజేపి ఆర ఎస్ఎస్‌లు తెలుసుకోవాలన్నారు. ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సిపిఐ సదస్సు సోమవారం స్థానిక ఎంబి గార్డెన్స్ జరిగింది. సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌ఫాషా అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు మరింత పేదలవుతున్నారని పాలకులు మాత్రం దేశ ఆర్ధిక పరిస్థితిపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మారిన జీవన పరిస్థితులలో నెలకు రూ.20వేలు ఖర్చు చేయగలిగేవారు కూడా పేదలేనని ఆయన తెలిపారు. ప్రజల మద్య అగాదాలు సృష్టించే ప్రయత్నం బిజేపి చేస్తున్నదని హిందూ మతం బిజేపితో రాలేదని బిజేపి ఓటమి తర్వాత పోదని బిజేపి అనుబంధ మత సంస్థలు ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ ప్రభ మసకబారుతుందని అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమి పక్షాల మద్య అవగాహన కుదరడంతో బిజేపి బెదిరింపులకు పాల్పడుతుందని సాంబశివరావు తెలిపారు. రామాలయం నిర్మించినా ఏటా 2కోట్ల ద్యోగాలివ్వలేదని, రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని, కార్మికులకు హక్కులు దక్కలేదని దీనితో మోడి ఏమిచేశారని ప్రశ్న ఉద్భవిస్తుందని అదే మోడిని ఓడిస్తుందన్నారు. నితిష్‌కుమార్ తిరిగి ఎన్డియేలో చేరిన తరా వ్రత బిహార్‌లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మిగిలిన ఉత్తరాది రాష్ట్రాల్లో గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు మళ్లీ బిజేపికి రాబోవన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఓటమి తర్వాత మరింత బలహీనపడింది. సెంటిమెంట్ పునాదులపై గెలిచిన టిఆర్‌ఎస్ సెంటిమెంట్‌తో పాటు క్యాడర్ కూడా పోయిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్ పెద్దపల్లి స్థానాలలో ఏదొక స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్‌కు ప్రతిపాదిం చామని ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ గెలుపు కమ్యూనిస్టులు బలంగా వుండి టిఆర్‌ఎస్‌పై పోరాడిన చోట దక్కిందని ఇప్పటికి కమ్యూనిస్టులు బలంగా ఉన్నారన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గెలుపు ఓటములు బేరేజ్ వేసే క్రమంలో కొన్ని సందర్భాలలో ఓట్లు తగ్గి ఉండవచ్చు. కాని కమ్యూనిస్టుల పునాదులు బలంగానే ఉన్నాయని సాంబశివరావు తెలిపారు. బిఆర్‌ఎస్, బిజేపిలను మరోసారి ఓడించాలంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోటిచేయక తప్పదన్నారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని బలమైన శాఖల నిర్మాణం జరగాలన్నారు.

**-అధికారంతో పనిలేకుండా నిలబడిన మీరే కమ్యూనిస్టు వీరులు ధీరులు-**

అధికారం ఎటువస్తే అటు పరుగులు తీసే మాములు వ్యక్తుల్లా కాకుండా అధికారం ఉన్నా లేకున్నా పార్టీ సిద్ధాంతాలను నమ్మి నిలబడి ఉన్న మీరే కమ్యూనిస్టు వీరులు, ధీరులు అని కార్యకర్తలను ఉద్దేశించి సాంబశివరావు అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మాణపరంగా బలమైన పునాదులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్‌చైర్మన్ మహ్మద్ మౌలానా, కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె. జానిమియా, ఏపూరి లతాదేవి, మున్నాలక్ష్మికుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కె.సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి 4, ప్రభాతవార్త:-

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం రాజేంద్రనగర్ ప్రభుత్వ,ప్రాధమిక ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదపాయల కల్పన, ప్రహరీగోడ భద్రత అంశాలను ఆయన పరిశీలంచారు. వైద్య శిభిరాన్ని పరిశీలించి,ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్‌ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోనికి అనుమతించాలని. సెల్‌ఫోన్‌ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలులో భాగంగా నిరుపేదలైన కుటుంబాలకు అందించి వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడడానికి గృహజ్యోతి 200ల యూనిట్ల లోపు జీరో కరెంటును నిరుపేదలైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఆదర్శనగర్‌లో నిరుపేదలైన కుటుంబాలకు గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లును తీసి వినియోగదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన కుటుంబాలకు గృహ జ్యోతి 200 యూనిట్ల లోపు జీరో కరెంటు బిల్లు మినహాయింపు ఉంటుందని ప్రకటించినందున నిరుపేదలైన కుటుంబాలు ఇష్టానుసారంగా విద్యుత్‌ను వృధా చేయకుండా వారికి అవసరానికి సరిపడా మాత్రమే విద్యుత్‌ను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మంచిగా పనిచేసే మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని కరెంటను ఆదా చేసుకుంటూ అవసరమైనంత వరకు విద్యుత్‌ను వాడుకోవాలని ఆయన గృహిణిలకు సూచించారు. అనంతరం ఇండ్లలోని మీటర్లు సక్రమంగా నడిచే విధంగా సంబంధిత విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మీటర్లలో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి లేదా కొత్త మీటర్లను అమర్చి వాటిని ఏ విధంగా జాగ్రత్తపరుచుకోవాలో ఇంటి యజమానులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏపీవో పవర్ మునీర్‌పాషా, విద్యుత్ శాఖ ఏడీఈ వేణు, ఏఈ రాజారావు, లైన్ ఇన్స్‌పెక్టర్ సర్వేశ్వరరావు, లైన్‌మెన్ త్రినాథ్‌రెడ్డి, స్పాట్ బిల్లర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**డిజేలకు అనుమతి నిరాకరణ**

**ప్రజలకు అసౌకర్యం కల్గిస్తే చర్యలు**

**ఉల్లంఘించిన వారికై యాక్ట్ అమలు**

**మార్చి ॥వరకు పోలీస్ ఆంక్షలు**

క్రైం, ఖమ్మం మార్చి4, ప్రభాతావార్త:-

శాంతి భద్రతల పరిరక్షణే ద్యేయంగా పోలీసులు పనిచేయాలని వారికి ప్రజలు సహకరించాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ వెల్లడించారు. సోమవారం ఈ మేరకు కమీషనరేట్ పరిధిలో పోలీస్ యాక్టు విధి విధానాలు అమలు తీరు తెన్నులను వివరించారు. ఈ నెల 11వ తేది వరకు పోలీస్ యాక్ట్ ఆంక్షలు యధావిధిగా అమల్లో ఉంటాయన్నారు. ప్రధానంగా నివాస వాణిజ్య ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో పగలు రాత్రి సమయాల్లో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న వాటికి అనుమతి నిరాకరణ విధించామన్నారు. మరోవైపు ఊరేగింపులు చేస్తూ పిల్లలు, వృద్దులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ యాక్ట్ అమల్లో



ఉన్నందు వల్ల అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలు సమావేశాలు ఊరేగింపులకు డిజేలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ పరిధిలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటి పోలీస్ యాక్ట్ అమలుచేస్తున్నట్లు వివరించారు. విధి నిర్వహణలో పోలీసులకు ప్రజా సహకారం ఎంతైనా అవసరమని ఎవరూ కూడా అత్సూ హం ప్రదర్శించి చట్టాన్ని చేతుల్లో తీసుకోవద్దని సూచించారు. ఈనెల 31వ వరకు పోలీస్‌యాక్ట్ కొనసాగుతుందని ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే మెట్రో పాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్ 216 ఐపిసి 188, యుఎస్76 చట్టాన్నిపురస్కరించుకొని శిక్షలకు బాధ్యత వహిస్తారని తెలిపారు.

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని మద్యం మత్తులో అతిగా వాహనాలు నడిపి ప్రమాదంలో భారీన పడకుండా యువకులు జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్ధితుల్లో ఇవ్వరాదని తద్వారా తెలిసి తెలియని వయస్సులో నడపడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకొని జీవితాలు కోల్పోవద్దని సూచించారు. రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ప్రజలు, ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఈ విషయంలో పోలీసులకు ఇబ ్బందులు పెట్టకుండా సామరస్య దోరణిలో ముందుకు వెళ్లాలని కోరారు.

# అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఘనంగా జరుపుకుందాం -ఆజాద్

చర్ల, ప్రభాతవార్త ::
మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఘనంగా నిర్వహించాలని మహిళలపై జరుగుతున్న అమానవీయ దాడులకు, రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడాలని భద్రాద్రికొత్తగూడెం, తూర్పు గోదావరి డివిజన్ కార్యదర్శి ఆజాద్ సోమవారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. 1911లో మహాశా సోషలిస్టుల రెండవ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో కామ్రేడ్ క్లారా జట్కిన్ ప్రపంచవ్యాప్తంగా శాంతి ప్రజాస్వామి, సోషలిజం కొరకు జరుగుతున్న పోరాటాలలో ప్రపంచ శ్రామిక మహిళలను ఐక్యం చేయడం కొరకు చేసిన ప్రతిపాదనే మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అన్నారు. సామ్రాజ్యవాదుల దళారీ భూస్వామ్యవర్గాల దోపిడికు గురి కావడమే కాకుండా అనేకరకాలుగా మహిళలు అణచివేయబడుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీ, పేద రైతు మహిళల శ్రమ శక్తిని దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. సంస్కృతి వ్యాపార ప్రకటనలలో స్త్రీలను అశ్లీలంగా చూపిస్తూ అంగడి సరుకుగా మార్చి వేస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళలను ఆదర్శంగా తీసుకుని వర్గ పోరాటంలో దేశంలో మహిళ విముక్తికై పోరాడుతూ అనేక త్యాగాలు చేస్తున్నారని అన్నారు. కుటుంబహింసకు లైంగిక దోపిడికి వ్యతిరేకంగా హిందుత్వ కార్పొరేట్ శక్తుల దోపిడికి వ్యతిరేకంగా దీర్ఘకాలికంగా మహిళలు పోరాడుతున్నారని అన్నారు. మహిళలపై జరుగుతున్న అన్ని రకాల రాజ్యహింసలకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం, స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించుకుందాం, బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద సంకెళ్లను తెంచుకుందాం, స్త్రీ విముక్తికై పోరు బాటలో నడుద్దాం, శ్రామిక విముక్తి లేనిదే స్త్రీ విముక్తి లేదని ఆజాద్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో వసతులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నంలో అధ్యాపక బృందం సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఇరవెండి గ్రామంలో పిల్లలకు రోజు మజ్జిగ, భోజనం, శుద్ధమైన త్రాగునీరు, స్కూల్‌కు అవసరమైన జిరాక్స్ మిషన్ తదితర ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు చదువు, క్రమశిక్షణ, పాఠశాలలో ఎల్ఈడీ టీవీ ద్వారా పాఠాలు చెప్పడం వంటిని అన్ని ఏర్పాట్లు చేశారు. హెడ్‌మాస్టర్, గ్రామసర్పంచ్ సభలో ప్రజల సమక్షంలో పాఠశాలకు కావాల్సిన వసతులు కల్పించాలని కోరారు. స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ మహంకాళి రామారావు, గ్రామ ప్రజలు రూ.25వేల సహకారం అందించారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడు సత్యనారాయణ కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. స్థానిక డా.తాళ్ళూరి బాబురావు, ఒక సంవత్సరం కరెంటు బిల్లు, వేదికకు కావాల్సిన ఆర్థిక సహకారం అందిస్తానని ప్రకటించారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం హర్షనీయం

**త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

పినపాక, మార్చి 04, ప్రభాతవార్త



ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం హర్షనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో సోమవారం పర్యటించారు. ముందుగా ప్రెస్‌క్లబ్ పినపాక ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి అలరించారు. స్థానిక సిఐ కరుణాకర్ బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ఎంతో బిజీగా ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం వార్తలు సేకరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ఎంతో కీలకమన్నారు. అదేవిధంగా ఏ క్రీడలలో అయినా గెలుపు ఓటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు ముందుకు వెళ్లాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు సైతం త్వరలో అందజేస్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు, సైతం అందజేస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఏవైనా ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, అర్జున్, బందారు సాంబ, శ్రీనివాస రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, గొగ్గల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూర శంకర్, సనప భరత్, కీసర సుధాకర్ రెడ్డి, కోటి, దిలీప్, సంతోష్, నగేష్, బృహస్పతి, విజయ్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచల క్షేత్రంలో షాపులకు వేలంపాటలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజా ద్రవ్యాలు అమ్ముకునేందుకు షాపుల నిర్వహణకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అభివృద్ధి నిమిత్తం నాలుగు పూజా ద్రవ్యాల షాపుకు మహాశివరాత్రి రోజున పూజా ద్రవ్యాలు అమ్ముకునేందుకు బుధవారం సాయంత్రం 5 గంటలకు ఆలయంలో వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల వారు 8247259616 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా శివనాగస్వామి విజ్ఞప్తి చేశారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

**-పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రధాన కూడళ్లల్లో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని, అందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని ముద్రించిన ఫ్లెక్సీలను సోమవారం పలు గ్రామాల్లో కట్టారు. మండల పరిధిలోని పెద్ద బండిరేవు, పెద్దనల్లబెల్లి, చిన్ననల్లబెల్లి, ములకపాడు, తదితర గ్రామాల్లో ఈ ఫ్లెక్సీలను కట్టారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు పార్టీ తెలంగాణలో ఎప్పుడో మనుగడను కోల్పోయిందని, మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం పనిచేసే నాయకులు, దళసభ్యుల కోసం వారి కుటుంబసభ్యులు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా కుటుంబసభ్యుల కోసం మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని అందులో పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాల ప్రతిఫలాలు, పునరావాసం కల్పించేలా పోలీసు శాఖ పనిచేస్తుందని పేర్కొన్నారు.

## మక్కా యాత్రతో మరింత చేరువైన జమాల్ ఖాన్

**-టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన ఆఫ్రిన్ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ గత నెలలో మక్కా మదీనా పుణ్యక్షేత్రాలను దర్శించి వచ్చిన సందర్భంగా శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.అనిల్‌రెడ్డి ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా మోటు తాలుకలోని ఇస్మాయిల్ నగర్‌లో ఉన్న జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రమైన మక్కా మదీనా దర్శనం చేసుకొని ఎంతో పవిత్రతను పొందిన వ్యక్తి జమాల్ ఖాన్ అని, సేవా కార్యక్రమాలే కాకుండా దైనందిన జీవితంలో సృష్టికర్తను అల్లాను దర్శించుకునే భాగంగా మక్కా మదీనా యాత్ర ముగించుకొని రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. అంతేకాకుండా వైద్య వృత్తిలో ఉండి ఎంతో మంది పేషెంట్లకు ఉచిత వైద్య సేవలందించి ఎంతో మంది మనసులను దోచిన వ్యక్తి డాక్టర్ జమాల్ ఖాన్ అని అన్నారు. 20 రోజుల పాటు దైవ దర్శనంలో ఉండి వేల మంది పేషెంట్లకు మరింత చేరువయ్యారని, దైవ దర్శనం కోసం వెళ్లిన జమాల్ ఖాన్ వెళ్లగా ఇక్కడ జమాల్ ఖాన్ దర్శనం కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారన్నారు. వైద్యంలో ఎన్నో సేవలనందించి, మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. సీనియర్ పాత్రికేయుడు ఎస్.కె.షాజహాన్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

**-ట్యాంకుబండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుపై హర్షం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేస్తున్నందున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు గ్రామంలోఐలమ్మ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రజకారుల బానిసత్వం నుండి విముక్తి పొందేందుకు పోరాడిన వీర మహిళ చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ముదిగొండ వీరన్న, జిల్లా నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, రమేష్, రాంబాబు, రమణయ్య, సత్యం, భరత్, సాయి, రాములు, సీతమ్మ, నాగరాజు, లక్ష్మణ్, కొండపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతర జమ ఖర్చులు తెలపాలి

**-ముత్యాలమ్మగుడి స్టీరింగ్ కమిటీకి**

**వినతిపత్రం అందించిన గ్రామస్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ద ం మ్మ గ ూ డె ం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి సంబంధించిన 2023 జాతర జమ ఖర్చులు గ్రామస్తులకు, భక్తులకు తెలపాలని దుమ్ముగూడెం గ్రామస్తులు దేవాలయ స్టీరింగ్ కమిటీ సభ్యులకు సోమవారం ఒక వినతిపత్రాన్ని అందించారు. దేవాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో గ్రామస్తులు పాల్గొని వినతిపత్రాన్ని అందించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని ఎన్నుకుని జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇదిలా ఉండగా 2023 ఫిబ్రవరి నెలలో జరిగిన శ్రీముత్యాలమ్మవారి జాతరకు సంబంధించిన జమ ఖర్చులు ఆలయ కమిటీ గ్రామసభ నిర్వహించి స్టీరింగ్ కమిటీ సమక్షంలో గ్రామస్తులకు తెలపడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఇంత వరకు జాతరకు సంబంధించిన జమ ఖర్చులు చెప్పకపోవడంతో గ్రామస్తులు స్టీరింగ్ కమిటీని ఆశ్రయించారు. దీంతో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఈ నెల 20వ తేదీన గ్రామసభ ఏర్పాటు ఏసి ప్రస్తుతం ఉన్న కమిటీ జమఖర్చులను గ్రామస్తులకు తెలపాలని తీర్మానించింది.